




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 23 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 247 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఓటేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం

నూతన ఓటు హక్కు పొందిన విద్యార్థినులతో ఎమ్మెల్సీ కవిత



## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే

# కర్నాటక గతే..!

### మన వేలితో మన కన్నే పొడిపిస్తరు..!

### ప్రజలను హెచ్చరించిన సీఎం కేసీఆర్

**సంగారెడ్డి, నవంబర్ 23 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్‌కు నమ్మి ఓటేస్తే కర్నాటకలో గతే చేస్తారని, మనవేలుతోనే మన కన్నే పొడిపించే ప్రయత్నం చేస్తారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హెచ్చరించారు. అక్కడ ఐదు గంటల కరెంటు ఇస్తున్నారని.. తెలంగాణలోనూ అదే పరిస్థితిని తీసుకువస్తారన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాణిక్‌రావును మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కర్నాటకలో ప్రజల గతి ఏమైంది ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ? ఐదుగంటల కరెంటు ఇస్తున్నరు. అక్కడ శివకుమార్ ఆయన ఒకడు ఉన్నడు. అక్కడ ఉప ముఖ్యమంత్రి. ఆయన రంగారెడ్డి సభలో చెప్పుతున్నడు. కేసీఆర్ నీకు తెలుసా? కావాలంటే వచ్చి చూడు రోజుకు ఐదుగంటల కరెంటు ఇస్తున్నం అని చెప్పిండు. సన్నాసి మేం 24గంటల కరెంటు ఇస్తున్నంరా నాయన అని నేను చెప్పిన' అన్నారు.

ప్రాజెక్టులకు దేవుళ్ల పేర్లు పెట్టుకున్నం

'దబ్బున కాంగ్రెస్ గెలిస్తే మిమ్మల్ని కర్నాటక గతే చేస్తమని వాళ్లు ఓపెన్‌గా చెబుతున్నరు.

మనవేలుతోనే మన కన్నే పొడిపించే ప్రయత్నం చేస్తున్నారు. జాగ్రత్తగా ఆలోలించి ఓటు వేయాలి. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో చర్చ పెట్టాలి. ఎన్నికలకు ఐదారు రోజులు టైమ్ ఉంది. ప్రతి గ్రామాల్లో ఈ విషయాలపై చర్చ జరిగితే.. క్యా కట్టి మనకు ఓట్లు గుద్దుతరు. కాబట్టి ఆ పని చేయాలని కోరుతున్నా. ఇక్కడికి నీళ్లు రావాలి. జహీరాబాద్, నారాయణఖేడ్‌కు నీళ్లు రావాలి.




## నటుడు ప్రకాశ్‌రాజ్‌కు

# షాక్ ఇచ్చిన ఈడీ..

### మనీలాండరింగ్ కేసులో నోటీసులు



సీనియర్ నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ నోటీసులు జారీ చేసింది. రూ.100కోట్ల పోంజీ స్కీమ్ కేసుకు సంబంధించిన కేసులో విచారణకు రావాలని ఈడీ నోటీసుల్లో ఆదేశించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం నవంబర్ 20న తిరుచిరాపల్లికి చెందిన ప్రణవ్ జ్యువెలర్స్‌కు చెందిన భాగస్వామ్య సంస్థకు సంబంధించిన ఆస్తులపై దర్యాప్తు సోదాలు నిర్వహించాయి. ఈ క్రమంలోనే నటుడికి సమన్లు జారీ చేసింది. ప్రణవ్ జ్యువెల్లర్ రూపొందించిన బోగస్ గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌పై విస్తృతంగా దర్యాప్తులో భాగంగా ప్రకాశ్‌రాజ్‌కు సమన్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం కంపెనీకి ప్రకాశ్‌రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్నారు. అయితే, ఇటీవల ఈడీ నిర్వహించిన దాడుల్లో 11.60 కిలోల బంగారు ఆభరణాలతో పాటు లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రణవ్ జ్యువెలర్స్ సంస్థ నిర్వహిస్తున్న పోంజీ పథకం, ఆర్థిక అక్రమాలకు పాల్పడిన ప్రణవ్ జువెలర్స్, ఇతరులపై తిరుచ్చిలోని ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం ఈడీ దర్యాప్తు చేస్తున్నది.

# ఒక్కసారిగా మారిన వాతావరణం..

### పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గురువారం ఉదయం నుంచి నగరంలో ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉన్నది. దీంతో అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నాయి. కర్మన్‌ఘాట్, చంపాపేట్, సంతోష్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక, పాతబస్తీ, జియాగూడ, మెహదీపట్నం, అమీర్‌పేట, ఎస్సానగర్, కూకట్‌పల్లి, బేగంపూట, సికింద్రాబాద్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో వర్షం కురుస్తున్నది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి.కాగా, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తారు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం నుంచి ఈ నెల 26 వరకు వానలు కురుస్తాయని పేర్కొంది. ఈనేపథ్యంలో డీఆర్ఎఫ్, మున్సిపల్ సిబ్బందిని జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. ఇక బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరిత ఆవర్తనం వల్ల రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.



# అది ఓటింగ్ డే.. హాలిడే కాదు!

**ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి బయటికి రావాలి**

**ఎన్నికల విధుల్లో 3 లక్షల మంది ఉద్యోగులు, పోలీసులు**

**10 వేల ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు**

**2.81 కోట్ల మందికి పోలింగ్ స్లిప్పుల పంపిణీ**

**ఇప్పటికే ఇళ్లవద్ద ఓటు వేసిన 14 వేల మంది ఓటర్లు**

**ఓట్ల లెక్కింపునకు నియోజకవర్గానికో పరిశీలకుడు**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 23 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించిందని.. అలాగని ప్రతి ఒక్కరు ఆ రోజును హాలిడే (సెలవు రోజు)గా కాకుండా ఓటింగ్ డే (ఓటు వేసే దినం)గా గుర్తించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు.



## కాంగ్రెస్ వస్తే రియల్ ఎస్టేట్

# ఢమాల్..!

### భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్



# రాజస్థాన్ రాజెవరో?

**రేపే పోలింగ్.. ప్రచారానికి తెర**

**అంతర్గత కుమ్ములాటలతో కాంగ్రెస్ సతమతం**

**ప్రధాని నరేంద్రమోదీ చరిష్మాపైనే బీజేపీ భారం**

**జైపూర్, నవంబర్ 23:**
రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురువారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూతపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజకవర్గాలకు ఒకే విడతగా శనివారం(ఈ నెల 25న) పోలింగ్ జరుగనున్నది.దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికల నిర్వహించేందుకు





# లెక్కింపు కేంద్రాలు ఖరారు..!

### పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్, నవంబర్ 23 (అక్షరం న్యూస్):**
శాసనసభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికల నిర్వహణతో పాటు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్‌కు సంబంధించి పక్కా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు గ్రేటర్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఖరారు చేశారు. హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయగా,

# బొమ్మ వెంకన్న ఆశయ సాధన కోసం కృషి చేస్తా..

**నన్ను ఆశీర్వదించి ఓటు వేయండి.. అభివృద్ధి చేస్తా..**

**బిజెపి హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23 (అక్షరం న్యూస్):**
బొమ్మ వెంకన్న ఆశ సాధన కోసం కృషి చేస్తానని,అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, నన్ను ఆశీర్వదించి ఓటు వేయాలని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఓటర్లను అభ్యర్థించాడు. భీమదేవరపల్లి మండలంలోని ఎర్రబెల్లి, కొత్తపల్లి, రత్నగిరి, వంగర, రంగయ్యపల్లి గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారు, అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం ఇచ్చారు, ఈసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు, బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు. దేశంలో బిజెపి ప్రభుత్వం 20 రాష్ట్రాల్లో పని చేస్తుందని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిజెపి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని అందుకే కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని గెలిపించినట్లయితే మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు వండించిన పంటలకు మూడు వేల ఒక వంద గిట్టుబాటు ధర కల్పిస్తామని, అలాగే ఆడపిల్ల జన్మిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేస్తామని వెల్లడించారు. గ్రామాలలో కొన్ని కుటుంబాలలో మద్యపానం వల్ల గొడవలు జరుగుతున్నాయని, గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని, బిజెపి అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులను రద్దు చేస్తామని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం మా తండ్రి పనిచేశారని, మద్యం మాఫియా, ఇసుక మాఫియా భూ దందా కార్యక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నవని వాటికి నేను వ్యతిరేకినని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజవర్గం లోని భీమదేవరపల్లి మండలం అభివృద్ధిలో వెనక పడటం చాలా బాధాకరమని అన్నారు. రానున్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, తీగల రాజు, అంబీర్ కవిత, దొంగల వేణు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్.టి.పి.సి. కార్మికులకు ఓటు ప్రాముఖ్యత,ఓటు హక్కు పై అవగాహన సదస్సు

**నవంబర్ 30 గురువారం రోజు ప్రతి ఒక్క కార్మికుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవలి**

**రామగుండం నియోజకవర్గ పరిధిలో అధిక పోలింగ్ శాతం నమోదయాల కార్మికులు కృషి చేయాలి**

**జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
23-రామగుండం నియోజకవర్గ పరిధిలో లిజిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.ఓ అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం ఎన్.టి.పి.సి.కార్మికులకు ఓటు అవగాహన సదస్సు కార్యక్రమం ఉద్యోగ అభివృద్ధి కేంద్రంలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీలి పాల్గొనీ ఉపన్యసించారు.ఎన్నికల సాధారణ పరీక్షలు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూలి నవంబర్ 30 ఎన్నికల పోలింగ్ తేదీ అని,ప్రతి ఒక్క కార్మికుడు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికలు అనేవి 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ముఖ్యమైన పండుగ అని,ఇది మన తెలంగాణ ప్రాంత ప్రసిద్ధిగాంచిన దసరా పండుగ తో సమానమని,ఓటు హక్కు ఆవశ్యకత,ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్మికులు ఎటువంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా మద్యం,డబ్బుపంపిణీ అసత్య ప్రచారం లాంటి అసంఘిక కార్యక్రమాలను నివారించి, చైతన్యవంతంగా,నిర్భయంగా తమ ఆలోచనకు అనుగుణంగా సమర్థవంతమైన అభ్యర్థినీ ఎంచుకొని ఓటు వేయాలని దిశా నిర్దేశం చేస్తు, కార్మికులచే రాజ్యాంగబద్ధమైన ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూలి గత ఎన్నికలలో రామగుండం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో తక్కువగా 71% పోలింగ్ నమోదు అయిందని,ముఖ్యంగా ఎన్.టి.పి.సి. పోలింగ్ కేంద్రంలో తక్కువగా ఓటర్లు తమ ఓటర్లు వినియోగించుకున్నరని తెలిపారు.ఈసారి ఎన్నికల్లో ఎన్.టి.పి.సి. పోలింగ్ కేంద్రాల యందు ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించేలా మీ కుటుంబ సభ్యులకు,స్నేహితులు, ఇరుగుపొరుగు వారికి చైతన్యపరచాలని, ఎన్టిపిసి పోలింగ్ కేంద్రం యందు,రామగుండం నియోజకవర్గం మొత్తం లో అధిక పోలింగ్ శాతం నమోదయ్యేల తమ వంతు కృషి చేయాలని కార్మికులను ఉద్దేశించి ఉపన్యసించారు.అదేవిధంగా కళాజాతర బృందం కళాకారులచె ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట,పాటలతో కార్మికులను చైతన్యపరుస్తు,నవంబర్ 30 గురువారం రోజు ప్రతి ఒక్క కార్మికుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.పలువురు మహిళా కార్మికులు,కార్మికులు ప్రసంగిస్తు ఓటు హక్కు తమ బాధ్యతని, ప్రతి ఒక్కరి తమ ఓటు హక్కును వినియోగించేలా, నియోజవర్గ పరిధిలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యేల తమవంతు కృషి చేస్తామని ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ,రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.నాగేశ్వర్,పి.ఎన్.షాహ్ ఎన్.టి.పి.సి. మేనేజర్ హెచ్.ఆర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్,పి.డి.అర్బన్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ అధికారి రజిని,కళాజాతర బృందం కళాకారులు,ఎన్.టి.పి.సి. కార్మికులులి పాల్గొన్నారు.





## వికారాబాద్ దళితులకు ఒకే విడతలో దళితబంధు

**దళిత వాడలు దొరలవాడల్లా మెరవాలి కాంక్ష**

**వికారాబాద్ ప్రజా ఆశీర్వాదసభలో ప్రత్యేక హామీ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్**

**తమ ప్రాంత సమస్యలు పరిష్కారించాలని సీఎంకు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్ విజ్ఞప్తి.**

**వికారాబాద్ కూ రింగ్ రోడ్ అడిగిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, రింగ్ రోడ్డు గుర్తు చేయని సీఎం కేసీఆర్**





**వికారాబాద్, గురువారం, నవంబర్ 23, అక్షరం న్యూస్.**
వికారాబాద్ లో ఉన్నదళితులందరికీ ఒకే విడతలో దళితబంధు ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్?రావు సంచలన ప్రకటన చేశారు. దళిత వాడలు దొరలవాడల్లా మెరవాలి ఆయన కాంక్షించారు. గురవారం వికారాబాద్ స్థానిక బ్లాక్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కు మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్?%ౄ% ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే, ముందుగా తమ వికారాబాద్? అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంత సమస్యలు పరిష్కాలని సీఎంకు చేవెళ్ళ ఎంపీ డాక్టర్? జి. రంజిత్?రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్? మెతుకు ఆనందులు ఇరువురు సీఎం కేసీఆర్? కి ప్రత్యేకంగా నివేదించగా%ౄ% అందుకు సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందించారు. వికారాబాద్ నియోజకవర్గంలో దళితుల అందరికీ ఒకటే విడతలో దళితబంధు ఇస్తానని... దళిత వాడలను ప్రగతి మేడలు చేస్తానని వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన అనంతపద్మనాభ దేవాలయం అభివృద్ధి, అనంతగిరి టూరిజం ప్రగతి, కాలుష్యం లేని పరిశ్రమలు వికారాబాద్ కు తెప్పిస్తామని వివరించారు. దాంతోపాటు, మెతుకు ఆనంద్? మరోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే%ౄ% రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలు పెరుగుతాయని స్పష్టంగా చెప్పారు. గాడిదలకు గడ్డి వేసి%ౄ% ఆవులకు పాలు పిండే పనులు చేయొద్దని సూచించారు. మరోసారి ఆనంద్?ను గెలిపిస్తే%ౄ% పెండింగ్?లో ఉన్న పనులన్నీ పూర్తి చేసుకుందామని అన్నారు. సీఎం కేసీఆర్? ప్రకటనతో ఒక్కసారిగా సభలో ఉన్న ప్రజానీకం కేరింతలు కొడుతూ%ౄ% హర్షం వ్యక్తం చేశారు.
సీఎం కేసీఆర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు: డాక్టర్? జి. రంజిత్ రెడ్డి, ఎంపీ, చేవెళ్ళలి
ఒక్కేసారి అందరికీ దళితబంధు ఇస్తానని హామీనిచ్చిన సీఎం కేసీఆర్?కు చేవెళ్ళ ఎంపీ డాక్టర్? జి. రంజిత్?రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్?లో దళితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని%ౄ% అందుచేత, వారికి న్యాయం చేయాలని సీఎం కేసీఆర్? ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు.వికారాబాద్ కు రింగ్రోడ్డు అడిగిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాటకు స్పందించకుండా రింగ్రోడ్డు మూసి తీయని సీఎం కెసిఆర్.

## సతీష్ కుమార్ హైట్రిక్ విజయం తథ్యం..

**బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కండె సుధాకర్.**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23 (అక్షరం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలో కొత్తపల్లి, గట్ల నర్సింగాపూర్, మంగళపల్లి, వంగర గ్రామాలలో బిఆర్ఎస్ మండల నాయకుడు కండె సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ లో ఎగిరేది గులాబీ జెండా నే అని, మూడోసారి సతీష్ బాబు ఎమ్మెల్యేగా గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, మరో ఐదేళ్లు బిఆర్ఎస్ కు అధికారం ఇస్తే మరింత అభివృద్ధి దిశగా ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని తప్పకుండా అందరూ నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ ను గెలిపించాలని ప్రచారం ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో కండె సుధాకర్, దళిత నాయకుడు రేణిగుంట్ల బిక్షపతి, నాగిళ్ల చందర్, తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, కాదాసు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండని వారికి ఓటేస్తే ఆగమైపోతరు.

**బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) , నవంబరు 23:**
ఒక్కసారి ఎమ్మెల్యేగా అభిమానంతో ఆశీర్వదించి అవకాశమిస్తే అందరికి అందుబాటులో ఉ%శీ% టూ నియోజకవర్గ సంపూర్ణాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తానని స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని వెల్ది. ఆశ్వరావుపల్లి. ఖిలాషాపూర్, నిడిగొండ, కంచనపపల్లి, రఘునాదపల్లి గ్రామాల్లో కడియం శ్రీహరి విస్తృత ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు అన్ని గ్రామాలలో ప్రజలు చప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలతో కడియం శ్రీహరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లా తూ ప్రజలకు అందుబాటులో ఉండని వారికి ఓటేస్తే ఆగమైపోతారని, దేశంలోని 29 రాష్ట్రలలో ఏ రాష్ట్రంలో చేపట్టని అనేకఅభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు.ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ను గెలిపించుకుంటే తెల్లరేషన్ కా ర్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, రూ.15 లక్షల ఆరోగ్యరక్ష, పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి ద్వారా నెలకు రూ.3 వేలు, ఆసరా పెన్షన్లను 5 సంవత్సరాలలో రూ.5016కు పెంచడంతో పాటు రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. ఇప్పటికే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తుతో పాటు రైతు బంధు,రైతు భీమా, పేదలకు కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని, ఎమ్మెల్యేగా గెలిపించి మీకు ఐదు సంవత్సరాల పాటు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ఓటేస్తే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టేనని, కరెంటుకష్టాలు, మోటార్లు కాలిపోవడం, పంటలు ఎండిపోవడం, అభివృద్ధిలో పదేళ్లు వెనకకు పోతామని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ,వారాల రమేష్ మారజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, పోకల శివకుమార్, ఎండి.బాషుమియా, కిరణ్, బిర్రు మదు, తూముకుంట్ల సురేందర్ రెడ్డి, దాసరి అనిత నీల ఆగయ్య, చెంచు రమేష్,పెళ్లి మల్లారెడ్డి, దుబ్బాక నగేష్,డి మైపాల్ రెడ్డి, కావటి యాదగిరి, వీరస్వామి, దేవేందర్ రెడ్డి, కుర్ర కమలాకర్, రమ్య బాబురావు,వడ్లకొండ శివప్రసాద్, జోగు శ్రీకాంత్,



## కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన

**- కస్తూరి నరేందర్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :**
ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గండిపేట్ మండల్ లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహిస్తూ గ్యారెంటీ కార్డ్ లో ఉన్న ప్రతీ హామీని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఖానాపూర్, వట్టినాగులపల్లి వివేకానంద కాలనీ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వర్షాన్ని లెక్క చేయకుండా వచ్చి పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని వివరించారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండి చదువుకునే యువకులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫి, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ యాదవ్, మైలారం ప్రదీప్, గణేష్ సింగ్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/నవంబర్.23/ అక్షరం న్యూస్**
ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ శుక్ర, శనివారాలు తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ మేరకు పీసీసీ వర్గాలు వెల్లడించాయి. శుక్రవారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు పాలకుర్తిలో, మధ్యాహ్నం 1.30 గంటలకు హుస్నాబాద్‌లో, సాయంత్రం మూడు గంటలకు కొత్తగూడెంలో ప్రచారం నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు.

## సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కు ఆల్ జమాత్ జేఏసీ మద్దతు

**కూనంనేని సాంబశివరావు ను గెలిపించుకునే బాధ్యత మాది : ఆల్ జమాత్ జేఏసీ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.23/అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చు పెట్టె పార్టీలకు ప్రజలు, మేధావులు స్వస్తి పలకాలని ఒక మంచి వాతావరణం కోసం పాటు పడే సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ పార్టీని తెలంగాణ లో అధికారంలోకి తేచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్, టీజేఏసీ ,టిడిపి బలపర్చిన సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావును చట్టసభల్లో పంపేందుకు రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు అత్యధిక మెజార్టీ తో గెలిపించుకోవాలని ఆల్ జమాత్ జే.ఏ.సీ ఆధ్వర్యంలో జమాతే ఇస్లామి హిండ్ ,జమియతే అహెల్ హదిస్ ,అహెల్ సున్నత్ వల్ జమాత్ ,జమియతే ఉలేమయే హింద్ ,తబ్లీగ్ జమాత్ తదితర సంఘాల పెద్దలు ముక్త కంఠంతో కూనంనేని కి మద్దతు తెలిపారు. బుధవారం స్థానిక జమతే ఇస్లామి హింద్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిపిచుకునేందుకు తీర్మానం చేశారు. అనంతరం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల ప్రధాన సమస్యలను ఆల్ జమాత్ జేఏసీ పెద్దలు ఇచ్చిన మెమోరాండం ప్రకారం గెలిచిన వెంటనే అన్ని డిమాండ్లు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జమతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ,జమియతే అహెల్ హాదిస్ పట్టణ అధ్యక్షుడు ఇస్మాయిల్ ,జమియతే అహెల్ సున్నట్ వల్ జమాత్ అధ్యక్షుడు నయిమ్ ఖురేషి ,జమియతే ఉలేమయే హింద్ మరియు తబిలీగ్ జమాత్ ఎం.డి ఇనాయతుల్లా ఖాన్ , స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడు తాజ్ మరియు అబిద్ హుస్సేన్ ,జహంగీర్ షరీఫ్ , అబ్దుల్ రబ్, ఇస్మాయిల్ , నగసీతా రాములు ,గాజీ సలాఉద్దీన్ ,ఎస్. కె.అబ్దుల్ బాసిత్ ఆల్ జమాత్ జె. ఏ.సి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచిర్యాలలో నేడు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ





**మంచిర్యాల బ్యూరో నవంబరు23, (అక్షరం న్యూస్) :**
తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు గురువారం పర్యవేక్షించారు.అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు.మధ్యాహ్నం 2.00 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో చేపడుతున్న సభలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సిఎం ప్రసంగిస్తారు.

**మైనార్టీల సంక్షేమంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి - హెూంశాఖ మంత్రి మహమ్మద్ అలి**

మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అందించిన సంక్షేమ పథకాలే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. కాగా జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల ఎఫ్ సీఏ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముస్లీం మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆ మైనార్టీల పిల్లల కోసం మైనార్టీ గురుకులను ప్రారంభించినట్లు దాంతో నాణ్యమైన విద్యను అందించడం జరిగిందని,రిజర్వేషన్ ప్రాతిపదికన వేలాది మంది నిరుపేద మైనార్టీ విద్యార్థులకు ఎంబీబీఎస్,ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.ముస్లింల అత్యంత పవిత్రమైన పండగ కాబడిన రంజాన్ కు ప్రభుత్వం దుస్తుల పంపిణీ,రంజాన్ కిట్ల పంపిణీ చేపట్టిందని మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తామన్నారు.మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ,అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావుకు మైనార్టీలంతా తమ అమూల్యమైన ఓటు వేసి మరో మారు గెలిపించాలని కోరారు.ఆ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత,ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్,కరీంనగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంఛార్జి భాను ప్రసాద్,మంచిర్యాల ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు,ఉమ్మడి జిల్లా మైనార్టీ ఇంచార్జి జమీల్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం,మహిళ అధ్యక్షురాలు గరిగంటి సరోజ,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ షోలో పాల్గొన్న సినీ నటుడు ఎంపీ రవికిషన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :**
బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీ భారీ రోడ్ షో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేసు గుర్రం సినిమా విలన్, బీజేపీ గోరఖ్పూర్ ఎంపీ రవి కిషన్ పాల్గొన్నారు. వందలాది మంది కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీ హెూరెత్తింది. జై శ్రీరామ్ అంటూ ఉత్సాహంగా బీజేపీ శ్రేణులు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్ర నగర్ లో తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ రోజు రోజుకూ పడిపోతుందన్నారు. అమిత్ షా, మోదీ మీటింగుల తర్వాత బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమన్నారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా..

### కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం..

### తల్లాడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..





**ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా తల్లాడ మండలం గంగాదేవి పాడు గ్రామంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకాపా సుధాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసిమట్టా రాగమయి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కుసుమరాజు సత్యం, లక్ష్మీ కోటయ్య, చారి గంగయ్య, నెంబర్ నరసింహారావు, రఘు, రామారావు, కిసాన్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిటికి కిరణ్ కుమార్, తాటి నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడి ఆధ్వర్యంలో బూత్ కమిటీలకు సూచనలు

**రాజన్న సిరిసిల్ల/సిరిసిల్ల అర్బన్/నవంబర్ 23 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణం 39 వ వార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు 5 వార్డ్ ల ఇంఛార్జి బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో 39వ వార్డ్ లో బూత్ కమిటీ సభ్యుల తో మీటింగ్ నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఇట్టి మీటింగులో బూత్ కమిటీ సభ్యులకు బిఆర్ఎస్ పథకాల గురించి వివరించి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల నియోజకవర్గాన్ని పారిశ్రామిక ,విద్య, వైద్యం ,పర్యాటక రంగాలను అభివృద్ధి చేసిన విధానాలను తెలియజేస్తు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం 39 వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 39 వ వార్డు కౌన్సిలర్ ఆకుల కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 39 వ వార్డు ఇంచార్జ్ ఏనుగుల ఎల్లయ్య, కళ్లపెల్లి శ్రీనివాస్, వార్డ్ బిఆర్ఎస్ అధ్యక్షులు, వార్డు కార్యవర్గ సభ్యులు, మహిళలతో మరియు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇదేనా..?

### - మాట్లాడితే కేసీఆర్ తెలంగాణ నెంబర్ వన్ అని చెప్తుండు
### - తెలంగాణలో రాచరిక పాలన సాగుతోంది
### - రేణికుంట సభలో రేవంత్ విమర్శలు





**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 23 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో గురువారం నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ విజయభేరి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేవంత్‌కు డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. అనంతరం సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాయకురాలు సోనియమ్మ అని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో సిద్ధిపేటలో ఉన్న కేసీఆర్ తర్వాత కరీంనగర్, మహబూబ్‌నగర్, తర్వాత గజ్వేలకు చేరాడని, ఇప్పుడు గజ్వేల్ ప్రజలను కూడా మోసం చేసి కామారెడ్డికి పారిపోయిండన్నారు.తాను, తన కుటుంబం కోసం ఆలోచించే కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అప్పుల కూపంలోకి నెట్టారన్నారు.బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నాడని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను రెండు చోట్ల బొంద పెడ్తమని రేవంత్ అన్నారు.కామారెడ్డి భూములపై కన్నేసిన కేసీఆర్ ఇప్పుడు అక్కడి నుంచి పోటీ చేస్తున్నారన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు తాను కేసీఆర్‌పై కామారెడ్డిలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన ఫామ్ హౌస్ కట్టుకుండు తప్ప ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదు. కేసీఆర్ నకిలీ వంద రూపాయల నోటు లాంటివాడు.నకిలీ నోటు జేబులో ఉన్నా దానికి విలువ ఉండదన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దింపి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని తెలిపారు.దొరల పాలనను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉన్నది మూడు అడుగులు ఆరడుగులు దుంకుతడు అని ఎద్దేవా చేశారు.రసమయి ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంత ప్రజలకు చేసిందేం లేదు. తెలంగాణ పాటను రసమయి దొర గడీల తాకట్టు పెటిండని ఆరోపించారు.ఉద్యమకారుడని రెండుసార్లు గెలిపిస్తే రసమయి కేసీఆర్‌కు బానిసలా పనిచేస్తున్నాడని ఆరోపించారు.

## సిపియం ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ కు స్వాగతం పలికిన యర్రా శ్రీకాంత్...

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)**
శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగాఖమ్మం నియోజకవర్గంలో సిపియం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఖమ్మం విచ్చేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ కు సిపియం రాష్ట్ర , జిల్లా నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ , జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు , బండారు రమేష్, యం.ఎ.జబ్బార్,నవీన్ రెడ్డి, డి తిరుపతి రావు, రమ్య జిల్లా నాయకులు ఎస్ కె .మీరా , భుక్యా శ్రీనివాసరావు , ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.



## దాసరికి నిరసన సెగ అబిడిపల్లి గ్రామంలో ప్రజలకు కార్యకర్తలకు గలాట



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 23(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని గుంపుల భీమరపల్లి కొమిర అబిడిపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన దాసరి మనోహర్ రెడ్డికి గ్రామాలలో నిరసన సెగ తగిలింది గుంపుల గ్రామంలో దళిత బంధు రాలేదు అని దళితులు నిలదీస్తారని భయంతో ఇంటి వద్దనే వారిని పోలీసులతో నివారించారు ఈ నేపథ్యంలో అబిడిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామానికి సంబంధించిన ఉపసర్పంచి కొంతమంది గ్రామస్తులు మా గ్రామం ఏకగ్రీవంగా సర్పంచ్ని ఎన్నుకోవడం జరిగిందని దానికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహం డబ్బులు 10 లక్షలు ఇప్పటివరకు అందలేదని ఆ డబ్బులు ఎందుకు రావడంలేదని నిలదీయడంతోటి కొంతమంది కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించడంతోటి దాసరి మనోహర్ రెడ్డి గొడవల పోకండి ఆగండి ఆగండి అని చెప్పిన కూడా వినకుండా ఒకరికి ఒకరు తోసేసుకున్నారు ఈ క్రమంలో పోలీసు వారు ఎక్కడ కార్యకర్తలను గ్రామస్లను చెదరగొట్టి గొడవను నివారించారు

## బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

### సతీష్ కుమార్ గెలుపు చారిత్రాత్మక అవసరం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 23(అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ గెలుపు తధ్యమని ఈ గెలుపును ఎవరు ఆపలేరని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశిధర్ రెడ్డి అన్నారు.కోహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి మండల యువజన విద్యార్థి నాయకులతో కలిసి విలేఖర్లతో మాట్లాడుతూ హుస్నాబాద్ లో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని 13 సంవత్సరాల తర్వాత నేను గౌరవ మంత్రివర్యులు హరీష్ రావు గారి సమక్షంలో సతీష్ బాబు గారి ఆధ్వర్యంలో తిరిగి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని ఆహ్వానించిన పార్టీ నాయకులకు శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ బాబు హుస్నాబాద్ నియోజకవర్గానికి 5000 కోట్ల పైచిలుకు నిధులు అభివృద్ధి కోసం తీసుకొచ్చారని 3000 కోట్ల పైచిలుకు సంక్షేమ పథకాల ద్వారా హుస్నాబాద్ ప్రజలకు చేరువయ్యాయని ఇది గొప్ప విషయమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి చారిత్రాత్మక తీర్పునీయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు యువత పార్టీ శ్రేణుల అందరినీ సమన్వయపరచుకొని సతీష్ కుమార్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్ తెలంగాణ ఉద్యమకారులు గోవిందు వెంకటేశం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల శంకర్ మండల యువత ఉపాధ్యక్షులు తోట రాజకుమార్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్ మైసంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోలవేణి కుమార్ స్వామి కోహెడ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్ గోవిందు సురేష్ యువత నాయకులు కొనవేని బాలకిషన్ పండుగ సంజీవ్ ఎర్రవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశం






**జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం ఏడియం బిల్డింగ్ కాన్ఫరెన్స్ సాహల్లో ఎస్సీ ఎస్టీ మహిళ సూక్ష్మ మీడియం ఔత్సాయిక పారిశ్రామికవేత్తల సమావేశం గురువారం నిర్వహించారు.. ఈ సమావేశంలో ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల చీఫ్ జనరల్ మేనేజర్శ్కేదార్ రంజన్ పాండు, జనరల్ మేనేజర్లు మరియు ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్‌లోని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిఐసిసిఐ) నుండి శైలజ హాజరయ్యారు. దశరథ్, డైరెక్టర్,, హైదరాబాద్, కౌశిక్, బ్రాంచ్ , , హైదరాబాద్ మరియు విక్రమ్ పాండే, వర్చువల్ మోడ్ ద్వారా మీట్ ఆన్‌లైన్‌లో చేరారు. సమావేశానికి హాజరైన వారిరిజిస్ట్రేషన్ తర్వాత ఎన్టిపిసి గీత ఆలకించారు , ప్రముఖులకు స్వాగతం పలికారు. తదనంతరం, కేదార్ రంజన్ పాండు, అక్కడ ఉన్న గౌరవనీయమైన విక్రేతలను ఉద్దేశించి ప్రసంగించారు. అతను ఏదైనా ఒప్పందాన్ని అమలు చేయడానికి భద్రత, నాణ్యత మరియు కాలక్రమం వంటి అంశాలపై ప్రాధాన్యతలను నొక్కి చెప్పాడు. అలాగే, జం పోర్టల్‌ను ప్రారంభించినప్పటి నుండి దాని ద్వారా సేకరణను ఎలా పెంచారో ప్రస్తావించారు. పెరుగుతున్న స్ల ఎస్సీ ఎస్టీ మహిళా భాగస్వామ్యాన్ని కూడా ఆయన అభినందించారు.సమావేశం యొక్క చివరి దశలో, విక్రేతలు వివిధ ప్రశ్నలను లేవనెత్తారు, వాటిని అధికారులు సజావుగా పరిష్కరించారు.శ్ర గారు ఇచ్చిన ధన్యవాదాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సాయి మందిరంలో కార్తీక మాస అన్న సమారాధన



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 23 /అక్షరం న్యూస్**
జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో గురువారం నాడు కార్తీక మాసం పురస్కరించుకొని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం అర్చనలు జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణ ఆభరణాలు ధరింప చేశారు. కీర్తిశేషులు కురిచేటి పాండురంగారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం జరిపారు. సుమారు 2,700 మంది స్వాములు భక్తులు పాల్గొన్నారు. కురిచేటి శ్రీనివాసరావు రజినీ దంపతులు ను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి ప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న తనయుడిగా ఈ ప్రాంత బిడ్డగా మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించండి

-బిజెపిలోనే అన్ని వర్గాలకు సమన్యాయం
-75 ఏండ్ల నుండి అగ్రవర్ణాలదే ఆధిపత్యం
- ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బెల్టు షాపులను తీసేస్తా
- దళితులకు పెద్దపీట వేసిన మోడీ
- చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక స్థానం
- హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి





కోహెడ/సిద్దిపేట,నవంబర్ 23(అక్షరం న్యూస్) ఈ ప్రాంత బిడ్డగా బొమ్మ వెంకన్న తనయుడిగా మీ ముందుకు వచ్చాను ఈసారి బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కోరారు.కోహెడ మండలంలోని శనిగరం, తంగళ్ళపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్,ఆరేపల్లి, పోరెడ్డిపల్లి, నాగసముద్రాల, బత్తులవానిపల్లి, గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో ,డప్పు చప్పుళ్ళ మధ్యన ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ సాధించిన తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ ఏ ఒక్క దళితుడికి మంత్రి పదవి ఇవ్వకుండా దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిన ఘనత ప్రధాని మోడీ దేనని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఉన్నతమైన స్థానాల్లో అవకాశం ఇవ్వలేదని కానీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మైనారిటీ కి చెందిన అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారని నేడు ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంలో దళిత జాతికి చెందిన రామ్నాథ్ కోవింద్ గిరిజన బిడ్డ ద్రౌపది మూర్ముకు అత్యున్నత స్థానాన్ని కల్పించి బిజెపి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని సమాజానికి చాటి చెప్పారన్నారు. నేడు తెలంగాణ ప్రజలు పడుతున్న బాధలను చూసి గ్రహించిన ప్రధాని మోడీ మాదిగ రిజర్వేషన్ పోరాటానికి మద్దతుగా స్వయంగా హైదరాబాద్కు హాజరై ఎస్సీ వర్గీకరణ చేసేందుకు ఆయన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్య పోరు తగ్గాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభా ప్రకారం 50% ఉన్న బీసీలు 18 శాతం పైగా ఉన్న ఎస్సీలు ఎందుకు ముఖ్యమంత్రులు కావడం లేదు మనమంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆయన కోరారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో గల్లి గల్లి లో ఉన్న బెల్టు షాపులను వెంటనే తొలగిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. మద్యం మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతుందని కాపురాలు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మ వెంకన్న తనయుడిగా మీ ముందుకు వచ్చానని ఒక్కసారి ఈ ప్రాంత బిడ్డగా నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నాడు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని బీసీని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని తర్వాత దళితులకు తగిన స్థానం దక్కుతుందన్నారు. ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ లందరూ తమ ఓటును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, అయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకకు శని కెసిఆర్ కుటుంబం.. నిధులు సిద్దిపేటకు పెట్టుతున్నారు..

**వచ్చే నెల కెసిఆర్ కు పింఛన్, కెసిఆర్ కు డబల్ బెడ్ రూమ్ ను చర్లపల్లి జైలు కట్టిస్తా... దోచికున్నది కక్కిస్తా,**
**ప్రభాకర్ రెడ్డి దొర గడిల దగ్గర కాపలా ఉంటాడు...**
**సీఎం కేసీఆర్ ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు వెళ్లడం ఖాయం....**
**కెసిఆర్ కుటుంబానికి నాలుగు డబల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తా...**



**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్,23, (అక్షరం న్యూస్ )**
లక్షల కోట్లు స్వాహా చేసిన సీఎం కేసీఆర్ ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు పంపడం ఖాయమని, అందులోని ఆయనకు డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేని కెసిఆర్ కుటుంబానికి నాలుగు డబుల్ బెడ్ రూం కట్టిస్తామని ఎద్దేవా చేశారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు నష్టపరిహారం చెల్లించని హరీష్ రావు సన్నాసిని దుబ్బాక నియోజకవర్గం ఎందుకు తిరగనివ్వనని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి 9 సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయని ఆయనకు దుబ్బాక పై కపట ప్రేమ చూపిస్తున్నారని మనిపడ్డారు. ఆయన సొంత ఊరు కామారెడ్డి జిల్లా దేవి పేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో అన్న సర్పంచ్ గా గెలవడానికి స్కూలు, డబుల్ బెడ్ రూం, కళ్యాణ మండపం కట్టిస్తామని చెప్పి గ్రామస్తులను మోసం చేసిన ఎంపీ దుబ్బాక ను ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ముత్యం రెడ్డి కూడవల్లి వాగు పై చెక్ డ్యాములు నిర్మించడం వల్లే కామారెడ్డి జిల్లాలో 470 ఎకరాలకు సాగునీరు అందించారని ఈ విషయంపై నీ సొంత గ్రామంలోని ఒక్కటి కూడా కట్టని ప్రభాకర్ రెడ్డి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఒకవేళ ముత్యం రెడ్డి అభివృద్ధి చేయకపోతే ఈ క్షణమే ఎన్నికల నుండి తప్పుకుంటానని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో కేటీఆర్ డ్రామాలు సాగవని కొత్త ప్రభాకర్ రెడ్డి కత్తితో పొడిచే నీతిమాలిన రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేయాలని అన్నారు. 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నీతివంతమైన రాజకీయాలు చేసిందని మీలాగా నీతి తప్పిన రాజకీయాలు చేయలేదని మండిపడ్డారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై తన స్వలాభం కోసం కత్తితో దాడి చేస్తే కాంగ్రెస్ పార్టీపై రుద్దడం నీతిమాలిన రాజకీయానికి నిదర్శనం అన్నారు. దుబ్బాకలో టిఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉందని అందుకే బిజెపి పార్టీకి ఓటు వేసి రఘునందన్ రావు ను గెలిపించాలని ప్రజలకు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దుబ్బాక ప్రాంతాన్ని తప్పకుండా రెవెన్యూ డివిజన్ గా మారుస్తామని హామీ ఇచ్చారు. ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి ఉద్యమంలో పాలు పంచుకున్న సోలిపేట రామలింగారెడ్డికి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దుబ్బాక నియోజకవర్గం కి వచ్చిన కాలేజీలు ఆస్పత్రులు అన్ని సిద్దిపేటకు గజ్వేల్కు తరలించి దుర్గ దుబ్బాక ప్రాంతానికి అన్యాయం చేసింది మామ అల్లుళ్ళు అని విమర్శించారు. దుబ్బాక ఉప ఎన్నికలలో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారు చెప్పాలని సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1000 కోట్లు తీసుకొచ్చి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసి ఉంటే ఓట్లు అడగాలని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు ఆగడం లేదు

**మోహసిన్ అహ్మద్ ఖాన్, మాజీ చైర్మన్ జిల్లా వక్ఫ్ బోర్డు కరీంనగర్**
**ఒకవైపు బుజ్జగింపులు ఇంకో వైపు రాజీనామాలు మరోవైపు నిరసనలు, గంగులకు తగ్గని తలనొప్పులు**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,23 నవంబర్ (అక్షరం న్యూస్):**
ఒకవైపు బుజ్జగింపులు ఇంకో వైపు రాజీనామాలు మరోవైపు నిరసనలు, గంగులకు తగ్గని తలనొప్పులు, ఈ ఎలక్షన్ తనకు, గత ఎలక్షన్ల మాదిరిగా కాకుండా పెద్ద తల నొప్పిగా మారింది. రెండు నెలల క్రితం ఇలా జరుగుతుందని ఊహించని మంత్రి గంగుల, స్మార్ట్ సిటీ నిధులతో పట్టణంలో చేసిన అభివృద్ధి చూపి తేలిగ్గా గెలవచ్చు అనుకున్నారు, చాలా పర్యాయాలు చెప్పడం కూడా జరిగింది. ప్రజల అభివృద్ధిని, ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపక నిర్లక్ష్యం చేసిన దానికి ఫలితంగా గంగుల కు నేటి తలనొప్పులు. చాప కింద నీరులా తన చుట్టూ ఉన్న అసమ్మతి వర్గం, కొందరు బయటపడితే, కొందరు లోపటనే ఉండి గోతులు తోడుతున్న విషయం తనకు తెలిసిన ఏమి చేయలేని పరిస్థితి, ప్రజలలో విరక్తి ఒకటి, ఉద్యమకారులలో ఉన్న ఆవేదన ఆక్రోషంగా మారింది, అడ్డుకునే శక్తి లేదనుకుని చేసిన పనులు కూడా ఈరోజు ఓటమికి కారణం అవుతున్నాయి. సొంత నియోజక వర్గంలో వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయవలసిన నాయకత్వం, ఆదుకోవలసిన నాయకత్వం, ఆ ప్రజలకు గండం గా మారారు, అధికార దుర్యోగం చేస్తూ ప్రజలకు పెద్ద సమస్యగా తయారైన కారణంగా ఆ బాధితులు కూడా తమ వంతు ఓడించడానికి కృషి చేస్తున్నారు. సొంత పార్టీలోని ఉద్యమకారుల కుటుంభాల ఆస్తులను, అక్రమ మార్గాన అధికార దుర్వినియోగం చేస్తూ, అన్యాయులను కుటుంబ సభ్యులను,భూ మాఫియాలకే లీడర్స్ గా తయారు చేశారు, సొంత ప్రజలపట్ల గండంగా తయారయ్యారు. అభ్యర్థి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని విధాలుగా ప్రలోభబెట్టిన, జనం ఓటు వేయడానికి సిద్ధంగా లేనట్లు ఓటర్లు బహాటంగానే చెబుతున్నారు. వందల మంది బాధితులు, ఓడించడానికి కృషి చేస్తూ, ఓటమికి ప్రార్థనలు చేస్తున్నారు.



**35 ఇండ్ల బుల్డోజ్ వ్యవహార విషయం పట్ల రాజీనామా**
మోహసిన్ అహ్మద్ ఖాన్, మాజీ చైర్మన్ జిల్లా వక్ఫ్ బోర్డు తను బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేస్తున్నాను అని తేది 23-11-2023 గురువారం రోజున ప్రకటన జారీ చేశారు. గంగుల కమలాకర్, ఖాజీ పూర్ గ్రామము లోని 54 ఎకరాల వక్ఫ్ బోర్డు భూములు కబ్జా మరియు రేకుర్తి గ్రామములో పేద ముస్లింల (35) ఇండ్లను బుల్డోజర్ల ద్వారా ధ్వంసం చేయడం అన్యాయంగా వీరిపై అక్రమ పోలీస్ కేసులు బనాయించడం మరియు 15 సం, లుగా కరీంనగర్ లో ముస్లింలకు చేస్తున్న అన్యాయమునకు నిరసనగా తను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని,తన అధికార బలం తో కుటుంబ సభ్యులు అనుయాయులు అక్రమ దందాలకు తెరలేపి, భూ మాఫియా లుగా, బిల్డర్లుగా మారారు అనడం కంటే తనే పోషించి ఆదుకోవడం జరిగిందనేది నిర్వివాదంశం, బాధితులు ఎక్కడికి వెళ్లినా దిక్కులేని వారయ్యారు అంటే అధికారం దుర్వినియోగం అయింది అని తను తెలిపారు. అధికార దుర్వినియోగం నుండి కాపాడుకోవాలంటే తనను ఓడించడమే ఒకే ఒక మార్గంగా మిగిలింది అన్నారు.

# తొలి మహిళా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ మృతికి సంతాపం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్ లీగల్ నవంబర్ 23:**
గురువారం మృతి చెందిన సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఎం. ఫాతిమా బీవీ (96) కు, జోహార్లు అర్పిస్తు...తన సుదీర్ఘమైన కెరీర్లో, దివంగత జస్టిస్ బీవీ దేశవ్యాప్తంగా మహిళలకు రోల్ మోడల్ గా పనిచేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్గా పని చేశారు.
కేరళలోని పండళం నుండి వచ్చిన జస్టిస్ బీవీ తన పాఠశాల విద్యను పతనంతిట్టలోని కాథోలికేట్ హైస్కూల్లో పూర్తి చేశారు. త్రివేంద్రంలోని యూనివర్శిటీ కళాశాల నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్లో డిగ్రీని పొందారు.
ఆమె ప్రభుత్వ న్యాయ కళాశాల నుండి తన బ్యాచిలర్ ఆఫ్ లా డిగ్రీని పొంది 1950 నవంబర్ 14న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.
1950లో కేరళలోని దిగువ న్యాయవ్యవస్థలో తన వృత్తిని ప్రారంభించిన బీవీ, తక్కువ కాలంలోనే కేరళ సబార్డినేట్ జ్యుడీషియల్ సర్వీసెస్లో మున్సిఫ్గా, సబార్డినేట్ జడ్జిగా, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్గా, జిల్లా %ఔ% సెషన్స్ జడ్జిగా, ఒక క్రమ పద్ధతిలో , అంచెలంచెలుగా ఎదిగారు. ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్లోని జ్యుడీషియల్ సభ్యురాలిగా, 1983లో హైకోర్టు న్యాయమూర్తి గా, మరియు 1989లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.
ఉన్నత న్యాయవ్యవస్థకు నియమించబడిన మొదటి మహిళా న్యాయమూర్తి. ఆసియాలో మొదటి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా గుర్తింపు పొందారు.
ఆమె పదవీ విరమణ తర్వాత జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు.
ఆమె గవర్నర్గా ఉన్న సమయంలో తమిళనాడు విశ్వవిద్యాలయం ఛాన్సలర్గా కూడా పనిచేశారు. 1990లో డి. లిట్ మరియు మహిళా శిరోమణి అవార్డు అందుకున్నారు. ఆమెకు భారత్ జ్యోతి అవార్డు, మరియు అమెరికా-భారత్ వ్యాపార కౌన్సిల్ వారి లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డు కూడా లభించింది.




# సతీష్ కుమార్ కు మద్దతుగా సింగిల్ విండో చైర్మన్ ఇంటింటా ప్రచారం



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 23(అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బొడిదల సతీష్ కుమార్ కు మద్దతుగా కోహెడ మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కోహెడ మండల కేంద్రంలో కోహెడ గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా తిరుగుతూ... హుస్నాబాద్ నియోజకవర్గం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడితల సతీష్ కుమార్ కారు గుర్తుకు ఒట్టు వేయాలని ఈవీఎం లతో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారం లో కోహెడ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కోహెడ మండల నాయకులు కోహెడ గ్రామ శాఖ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకలు అమలుచేస్తాం : కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :**
ఎన్నికల ప్రచారం లో భాగంగా మంచిరేవుల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ప్రచారాన్ని నిర్వహించారు. స్థానికంగా ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. మంచిరేవులలో ప్రచారం హెూరెత్తించారు. అడుగడుగున మహిళా ఆడపడుచులు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే మన భవితకు వెలుగు ఉంటుందని, ఆరు గ్యారెంటీ లు పక్క అమలుచేసే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రంలో ఉచిత కరెంట్ను అమలు చేస్తామన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లులు వసూలు చేయకుండా ఉచితంగా అందిస్తామని ప్రకటించారు.తెలంగాణ తెచ్చామని చెబుతూ రెండు సార్లు మభ్యపెట్టి బీఆర్ఎస్ ఓట్లు వేయించుకొని ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. రోడ్ షో నిరహిస్తు గార్యంటి కార్డ్ లో ఉన్న ప్రతీ హామీని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే కూనంనేని కి ఓటేయండి'

**కాంగ్రెస్ గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలుచేకూరుతుంది**
**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.23/ అక్షరం న్యూస్**
కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి కావాలంటే ఈసారి సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ను గెలిపించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్, సిపిఎం, జనసమితి బలపరిచిన కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట రెడ్డితో కలిసి సీతా రాములు ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు వారి ప్రచార రథానికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ గత 2పర్యాయాలు ఎమ్మెల్యేలుగా గా పనిచేసిన బిఆర్ఎస్ వల్ల ఈ ప్రాంతానికి చెందిన పేద ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలుచేకూరుతుందని చెప్పారు. మాయమాటలతో జనాలను మోసంచేసి మరోమారు అధికారంలోకి రావడం కోసం బీఆర్ఎస్ చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు.

# బీజేపీ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలి : అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 23/ అక్షరం న్యూస్ :**
ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం తోకల శ్రీనివాస్‌రెడ్డి మణికొండలో ప్రచారం నిర్వహించారు. దాదాపు 3 గంటల పాటు 10 కిలోమీటర్ల మేర మెగా ర్యాలీ నిర్వహించారు. హుడా కాలనీ, పైప్ లైన్ రోడ్, సెక్రటేరియట్ కాలనీ, హనుమాన్ నగర్ ల మీదుగా మణికొండ మర్రిచెట్టు వరకు భారీ రోడ్ షో ను నిర్వహించారు. 2 వేల మందితో అద్భుతంగా ప్రచారం సాగింది. కాలనీల్లో తోకల శ్రీనివాస్ రెడ్డికి అపూర్వ స్వాగతంను ప్రజలు పలికారు. వాడవాడలా కరపత్రాలు పంచుతూ, స్టిక్కర్లు అంటిస్తూ బీజేపీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. భారీ సంఖ్యలో మైనార్టీ మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మైనార్టీ రాజకీయాలతో భాగ్యనగరం భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకే గ్యారంటీ లేదని, ఇంక పథకాలకు ఏం గ్యారంటీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులను గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీలో చేరిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు బీరప్ప, మణికొండ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హేమ అంజలి, శ్వేత, వందన తదితరులు పాల్గొన్నారు.

# రామునిపై 'పగ'నా...?!

**రామయ్య కళ్యాణానికి రాని సీఎం కేసీఆర్**
**సీఎం తలంబ్రాలు అందజేసే సంప్రదాయానికి తూట్లు**
**భద్రాద్రి రామున్ని నేటికీ దర్శించుకోని తండ్రి, తనయుడు**
**అటకెక్కిన సుందర భద్రాద్రి రూ.100 కోట్ల కథ**
**ప్రతిపాదనలకే పరిమితమైన ఆలయ అభివృద్ధి నమూనాలు**
**గాల్లోనే రూ.1000 కోట్ల గోదావరి రక్షణ మాటలు**
**ఆ 5 పంచాయతీలతోనే భద్రాచలానికి భవిష్యత్తు**
**కాంగ్రెస్తోనే భద్రాద్రి అభివృద్ధి సాధ్యం అంటున్న రామ భక్తులు**
**పొదెం వీరయ్య గెలుపు ఆశిస్తున్న స్థానికులు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 23/ అక్షరం న్యూస్: " మరో వారంలో భద్రాచలం వస్తా... పందుంపుల్ల వేసుకొని తెల్లవారుజామునే ఊరంతా తిరుగుతా...ఎక్కడ ఏం కావాలో చూసి రూ.100 కోట్లతో భద్రాచలం పుణ్యక్షేత్ర అభివృద్ధి చేపడుతా" ఇవి తెలంగాణ తొలి సీఎం హోదాలో శ్రీరామనవమికి 2015లో భద్రాచలం వచ్చిన కేసీఆర్ అన్న మాటలు. దాదాపు 9 ఏళ్ళు కావస్తున్నా ఈ మాటలు నేటికీ ఆచరణ రూపం దాల్చకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే గత ముఖ్యమంత్రులు అందరూ భద్రాచలంలో ప్రతి ఏటా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సీఎం హోదాలో హాజరై, ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందించటం పరిపాటి. కాగా సీఎం కేసీఆర్ ఈ తొమ్మిదేళ్లలో ఒకే ఒక్కసారి హాజరు కావడం ఆశ్చర్యకరం. ముస్లిం పాలకుడు తానీస కాలం నుంచి తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప సాంప్రదాయానికి కెసిఆర్ తిలోదకాలు ఇచ్చారన్న అపవాదు ఉంది.

అటకెక్కిన సుందర భద్రాద్రి రూ.100 కోట్ల కథ

భద్రాచలంను 'సుందర భద్రాద్రి' గా తీర్చిదిద్దుతానని ప్రకటించిన కేసీఆర్ ఆర్కిటెక్ట్ ఆనంద సాయితో అభివృద్ధి నమూనాలు తయారు చేయించి హై డ్రామా చేశారే తప్ప, ఇందుకు సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం గమనార్హం. భద్రాచలంలో ప్రతి ఏటా జరిగే శ్రీరామనవమి, ముక్కోటి వేడుకలకు తన అమాత్యులను పంపిస్తూ సురభి నాటకానికి తెర లేపేరే తప్ప రాములోరి నేలను విస్మరించారన్న ఆవేదన రామ భక్తుల్లో ఉంది. 2022లో భద్రాద్రిని భీకర వరదలు ముంచెత్తగా, తప్పనిసరి పరిస్థితుల్లో చుట్టపు చూపుగా భద్రాచలం వచ్చిన సీఎం కేసీఆర్ భద్రాచల గోదావరి వరద ప్రభావిత ప్రాంత రక్షణకు రూ.1000 కోట్లు ఇస్తానని ప్రచారార్భాటం చేశారు. ఈ మాట ఇచ్చి కూడా దాదాపు సంవత్సరం దాటిపోయింది. ఇది అమలకు నోచుకోలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.భద్రాచలం రామాలయం పాలకమండలిని కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం

తండ్రి బాటలో తనయుడు కేటీఆర్ కూడా

ఎన్నికల ముందు హడావుడిగా కేసీఆర్ తనయుడు కేటీఆర్ భద్రాచలం పయనం కాగా, కేటీఆర్ పర్యటనకు కొద్ది గడియలు ముందు వరుణ దేవుడు వర్ష బీభత్సాన్ని సృష్టించిన విషయం విధితమే. రామగ్రహంతోనే కేటీఆర్ వెనుతిరగాల్సిన పరిస్థితి దాపురించిందని ఆనాడు స్థానికుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే వారం రోజుల క్రితం భద్రాచలం వచ్చిన కేటీఆర్ భద్రాద్రి రామున్ని దర్శించుకోకుండానే వెళ్లిపోవడం రామ భక్తులను మరింత విస్మయానికి గురిచేసింది. గుడి దర్శన వేల సమయంలో కాకుండా, చాకచక్యంగా కేటీఆర్ కావాలనే గుడి మూసిన సమయంలో వచ్చారని స్థానికంగా జోరు ప్రచారం జరిగింది.ఈ విషయంలో కేటీఆర్ చెప్పిన మాటలు కుంటి సాకులేనని కొందరు బాహటంగానే విమర్శించారు. తండ్రి లాగానే , తనయుడు కూడా భద్రాద్రి రామున్ని విస్మరించారన్న ప్రచారం ఊపందుకుంది. తెలంగాణకు భద్రాచలం ఆగ్నేయంగా ఉందని, అందునా గోదావరి ఉందని అక్కడికి వెళ్తే మంచిది కాదని ఎవరో కెసిఆర్ కు హితవు చేయడం,ఈ క్రమంలోనే



సీఎం కేసీఆర్ భద్రాచలంపై అంత శ్రద్ధ పెట్టడం లేదని, రావటం లేదని ఇదే అంశంపై స్థానికంగా గత కొన్నేళ్లుగా తీవ్రమైన చర్చ సాగుతోంది. ఈ చర్చలకు బలం చేకూర్చే విధంగా తండ్రీ, కొడుకుల వ్యవహార శైలి నిరూపితమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆ ఐదు గ్రామపంచాయతీల వ్యవహారంలోనూ నిర్లక్ష్యం

ఇదిలా ఉంటే రాముని ఆలయం తెలంగాణలో ఉండటం, ఆలయ భూముల ఆంధ్రలో ఉండటం కూడా రామాలయ అధికారులకు ఇటీవల కాలంలో పెద్ద తలబొప్పిగా మారింది. ఈ విషయంపై ఇటీవల అనేక సంఘర్షణలు చోటుచేసుకున్నాయి. భద్రాచలం నుంచి ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు తిరిగి భద్రాచలంకు వస్తే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పుణ్యక్షేత్రం, పరిసర ప్రాంత ప్రజలు నెత్తి, నోరు కొట్టుకుని నినదించిన తెలంగాణ ప్రభుత్వం ఆ దిశ గా చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పక్క రాష్ట్ర సీఎంను ఒప్పించి, కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఏమాత్రం అడుగులు వేయకపోవడం పట్ల కూడా స్థానికుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.

భద్రాచలాన్ని మూడు ముక్కలు చేసే యత్నం

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా భద్రాచలం మూడు పంచాయతీల వ్యవహారం బిఆర్ఎస్ ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. పట్టణంలో ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగకపోగా, మున్సిపాలిటీ వ్యవహారం తేలకపోగా ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం కలవక పోగా, ఇప్పటికే రూపురేఖలు మారిన భద్రాచలాన్ని మళ్లీ ముక్కలు చేయడమేంటన్న వ్యతిరేకత స్థానికుల్లో తీవ్రంగా ప్రబలింది. మూడు పంచాయతీల జీవో రద్దు చేయాలని, స్థానిక శాసనసభ్యులు వీరయ్య తో సహా, ఈ ప్రాంత ప్రజలు, పలు పార్టీల నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాత్కాలికంగా ఈ అంశానికి బ్రేకులు పడినప్పటికీ, భద్రాచలం గ్రామపంచాయతీనా...? లేక మున్సిపాలిటీ నా అనేది ఇప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం తేల్చలేదు. ఈ అంశంపై బీఆర్ఎస్ కు చెడ్డ పేరే వచ్చిందని చెప్పవచ్చు. భద్రాచలం పుణ్యక్షేత్రంపై బిఆర్ఎస్... గత పదేళ్లుగా వ్యవహరిస్తున్న తీరుపై రామ భక్తుల్లో, స్థానికుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓటు అడిగే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు రాజకీయ నేతలు విశ్లేషిస్తున్నారు.

కోట్లు రూపాయల ఆఫర్లు వచ్చిన మూడు రంగుల జెండా విడవని వీరయ్య

మొన్నటి వరకు బిఆర్ఎస్ లో ఉండి, మళ్లీ పార్టీ మారి, తిరిగి బీఆర్ఎస్ టికెట్టు తెచ్చుకున్న డాక్టర్ తెల్లం వెంకట్రావుపై భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ని వీడి బీఆర్ఎస్ కు వెళ్లినా... ఎన్ని కోట్లు ఆఫర్ ఇచ్చినా... భద్రాచలంలో కాంగ్రెస్ జెండాని విడవని పొదెం వీరయ్యపై ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నట్లు తేటతెల్లమవుతోంది.కేంద్రంలో, రాష్ట్రంలో ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇక్కడ వీరయ్యని గెలిపించడం ద్వారా... ఇక భద్రాచలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చన్న సంకేతాలు గ్రామ గ్రామాన చేరటంతో ఈసారి కాంగ్రెస్ కి కలిసి వచ్చే అంశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## ప్రజలందరూ కొట్లడి సాధించుకున్న తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే...

### చతిస్గడ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 23/ అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో చతిస్గడ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ సంఘాల చాలా ప్రాముఖ్యమైనదని, ఉద్యమాన్ని ఒక దిశ నిర్దేశంగా ముందుకు నడిపింది ఉద్యోగులేనని పెద్ద చదువులు చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయి కూలీనాలీ చేసుకున్న తెలంగాణ యువతరానికి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఆనాటి ఉద్యోగ చేసి నడుం బిగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించారని. ఎన్నో ఆశలతో కొట్లడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో పదేళ్ల ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా న్యాయం జరగలేదని, గ్రూప్ వన్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని. ఇలాంటి అసమర్థ పాలనకు చరమగీతం పాడాలి అంటే, మరోసారి ఉద్యోగ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కెరటాల లాగా ఎగసి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేయాలని ఆయన అన్నారు....

పదేళ్ల అధికారంలో ఉండి పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతుంది. రామయ్యను విస్మరించిన ఈ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదు. అధికార పార్టీ ఆశ చూపిన పదవులకు డబ్బుకు ఆశపడకుండా నిబద్ధతగా ఉన్న పొదెం వీరయ్య ని గెలిపిస్తేనే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పుణ్యక్షేత్రమైన భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.ఛత్తీస్గడ్ రాష్ట్రంలో ఆనాటి బిజెపి



పార్టీ థాయిలాలకు నేను అమ్ముడు పోకుండా నీతిగా ఉండబట్టే, ఛత్తీస్గడ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నానని
భద్రాచలం ప్రజలు పొదెం వీరయ్య ని గెలిపించుకుంటే, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరయ్య తప్పనిసరిగా మంత్రి అవుతారని
ఈ నియోజకవర్గ నుంచి ఆయన మంత్రిగా ఉంటే మీ నియోజకవర్గ అద్భుతంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు.
ఈ పత్రిక సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,తుమ్మల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్,టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీను,కుంచాల రాజారాం,ఎస్ కే అజీమ్,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకుసేవచేయడమే నా జీవితఆశయం

### ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి: మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 23/అ క్షరంన్యూస్: ప్రజలకు సేవ చేయడమే నా జీవిత ఆశయమని డబ్బుకు ఆశపడి తా ను రాజకీయాల్లోకి రాలేదని ఎల్లారెడ్డి కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్అన్నారు గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో ఏర్పా టు చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గానికిచెం దినఆరు మండలాల ముస్లిం మైనారిటీల సమావేశానికి ఆయన హాజరయ్యారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర పార్టీలకు చెందిన నాయకులు తాను స్థానికేతరుడని ప్రచారం చేస్తున్నారని తన పూర్తి బాల్య వి ద్యా భ్యాసంఎర్ర పహాడ్ పాఠశాలలోనే జరి గిందని తాను పక్కా స్థానికుడినని అన్నా రు ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీమార తాడని నాపైఅసత్యపు ప్రచారంచేస్తున్నార నితానుడబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నే రాజకీయాల్లోకి వచ్చానే తప్ప సంపాదిం చడానికి కాదని తాను ఎంతో కష్టపడి కింది స్థాయి నుండి ఈ స్థాయికి ఎదిగానని 50 రూపాయల నుండి 50 కోట్ల వరకు చూశా నని కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ప్రజలకు ఇం కా మెరుగైన సేవలను అందిస్తానని తెలిపా రు జజాల సురేందర్ కు పేద ప్రజలుడబ్బు లిచ్చి గెలిపిస్తే బిఆర్ఎస్ కు అమ్ముడుపో యి నియోజకవర్గ ప్రజలకు మోసం చేశాడ నిఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజ నాన్ని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కయ్యారని ప్రజలు దీనినిగమనిం చాలని అన్నారు మైనార్టీల సంక్షేమానికి కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్ర మేనని రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రి జర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం లను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుం దని 12 శాతం రిజర్వేషన్లనుకల్పిస్తామని మోసం చేశారని గుర్తు చేశారు మైనార్టీల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మైనారిటీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని దీని ద్వారా మైనారిటీ నిరుద్యోగ యువతకు మహిళలకు సబ్సిడీరుణాలు అందుతాయని తెలిపారు మైనారిటీలసంక్షే మానికి4వేల కోట్ల బడ్జెట్ ను పెంచుతామ ని ఇండ్లు లేని పేద ముస్లింలను గుర్తించి ఇండ్లను కట్టిస్తామని ఇమామ్ ల వేతనాలు పెంచుతామని ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరే షన్ ఏర్పాటు చేసి ముస్లింమైనారిటీలను ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు జా జల సురేందర్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ము స్లింల అభివృద్ధికి ఏమైనా చర్యలు చేపట్టా రా అని ప్రశ్నించారు ఇప్పటివరకుఎన్నో ర కాల సామాజిక సేవలను అందించానని కరోన సమయంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైద్య సేవలను అందించి దాదాపు 200 ఆక్సిజన్ సిలిండర్ల ద్వారా అంబులెన్స్ ల సదుపాయాన్ని కల్పించి ఆ పదలో ఉన్నవారికినిమిషాల్లో సేవలను అందించి వారిని ప్రాణాపాయం నుండి కా పాడానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీచేస్తామని ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారాన్ని అందజేస్తామని తెలి పారు రాష్ట్రంలో మైనారిటీలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని కేసిఆర్ మోసాన్ని మైనారి టీలు గుర్తించారని మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడతారని ఆయన ధీ మా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటేనే అన్ని వర్గాల వారికి న్యాయం చెందుతుందని మైనారిటీలను గౌరవించి వారికి సమచిత స్థానం కల్పించేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని మైనారిటీలందరూ హస్తం గుర్తుకు ఓ టు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నేత మాజీ జెడ్పి టిసి షేక్ గయాజుద్దీన్ మహమ్మద్ లియాఖ త్ అలీ సయ్యద్ అరిఫ్ మహమ్మద్ జలాల్ మాజీ ఎంపీటీసీ షేక్ శకావత్ అలీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుఅజహర్ సిద్దికి ము హమ్మద్ ఫథియుద్దీన్ మొహమ్మద్ కాశిఫ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయ కులుకార్యకర్తలుమహిళలుభారీ సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధి పర్చాను మీ ఆశీర్వాదం కల్పించండి హన్మంత్ షిండే

**మద్నూర్ / నవంబర్ 23(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

జుక్కల్ నియోజక వర్గం బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే ఎన్నికల ప్రచారం మద్నూర్ కేంద్రంలో దీపావళి పండుగ లాగా కార్యకర్తలు సంబురాలు చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. గురువారం రోజున మద్నూర్ మండలం రాచుర్, చిన్న ఎక్లరా, కొడ్చిరా, మద్నూర్ కేంద్రంలో ప్రచారం కొనసాగింది. రాచుర్ గ్రామంలో సర్పంచ్ శంకర్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. చిన్న ఎక్లరా గ్రామంలో సర్పంచ్ భీమ్ రావు ఆధ్వర్యంలో వాడ వాడ కు తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. కొడ్చిరా గ్రామంలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ జనాలతో, కార్యకర్తలతో జోరుగా ప్రచారం హన్మంత్ షిండే నిర్వహించి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం పేద ప్రజలకు చేసినటువంటి సంక్షేమలు అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు తెలియజేశారు. మద్నూర్ కేంద్రంలో సర్పంచ్ ధరస్వార్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో హన్మంత్ షిండే ప్రచారం గ్రామ పలు విధుల గుండా, గాంధీ చౌక్ నుండి ఇంద్ర నగర్ వరకు బ్యాండు బజాలతో, ఆకాశం అంత ప్రకాశంతంగా మెరుసేయ్ విధంగా టపాకాయలు పెట్టి హోరిత్తించడం జరిగింది. హన్మంత్ షిండే ప్రచారం ఒక పెండ్లి భారతు గా నిర్వహించారు. హన్మంత్ షిండే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు, అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కోట్ల రూపాయలు మంజూరు చేసి జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కు పాటుపడటం జరిగిందని తెలిపారు. మద్నూర్ కేంద్రంలో డిగ్రీ కాళశాల మంజూరు చేసి ఇక్కడ ప్రాంత విద్యార్థులకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా లోకల్ లో ఉన్నత డిగ్రీ చదువు కోవడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ నిధులు మంజూరు తో పాటు ఆయా గ్రామాలకు బి. టి. రోడ్ల నిర్మాణం కొరకు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ఉన్నవారు కారు గుర్తుకు ఓటు వేసి నాలుగవ (4)విజయం లో భాగస్వామ్యం కావాలని ఆయా గ్రామాలలో ఓట్లర్లను, గ్రామ ప్రజలను హన్మంత్ షిండే వేడుకోవడం జరిగింది. ఆయా గ్రామాలలో హన్మంత్ షిండేకు ప్రజల మద్దతుతో పాటు ప్రజలు భారీ మెజారిటీతో గెల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హన్మంత్ షిండే, ఎంపీపీ వాగ్మారె లక్ష్మి బాయి, పార్టీ మండల అధ్యక్షుడు బస్సీ పటేల్, పాకల్ వార్ విజయ్, పండిత్ రావు పటేల్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు గఫ్ఫార్, మైనారిటీ నాయకులు మోయిన్ పటేల్, సౌలే మియా, సుల్తాన్, మొహమ్మద్ పటేల్, యం. కె. పటేల్, కోప్షన్ మెంబర్ నిజామోద్దీన్ ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## వేములవాడ అసెంబ్లీ ఎన్నికల యుద్ధ భేరి...!

**సువ్వా నేనా అంటూ పోటీ పడుతున్న నాలుగు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు.**
**ముందంజలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 23 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల పోటీ రోజు రోజుకు పెరిగి పోతుంది, ఎన్నికల నోటిఫికేషన్ ముందు టికెట్ల కోసం పోటీ పడ్డ నాయకులు, టికెట్ల ఖరారు తర్వాత ఎమ్మెల్యే పీఠం దక్కిచుకోవడానికి పోటీ పడుతున్నారు.స్థానిక వాసి, ప్రజల్లో ఉండే మనిషిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. దీంతో ఆది శ్రీనివాస్ కు ప్రజధారణ కూడా పెరిగిపోయింది.బిఆర్ఎస్ పార్టీ లో నాయకులందరు కారు కాలి చేసి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. మొన్నటికి మొన్న వేములవాడ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పుల్కం రాజు తన సతీమణి తో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆ తర్వాత బింగి మహేష్ కౌన్సిలర్ కూడా చేరారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ లో ఉండే పలు నాయకుల చేరికలు ప్రారంభం అయ్యాయి.ఇది ఇలా ఉండగా ఎమ్మెల్సీ కవితకు అత్యంత దగ్గర సన్నిహితుడు అయిన వేములవాడ పట్టణ కౌన్సిలర్ దంపతులు వంగళ దివ్య శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ గూటికి చేరారు.వేములవాడ బీసీ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముందుకు వచ్చిన ఆది శ్రీనివాస్ గెలిస్తేనే వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వంగల శ్రీనివాస్ దివ్య చెన్నమనేని రమేష్ బాబు సారథ్యంలో క్రియాశీలకంగా పార్టీలో వ్యవహరించి పార్టీ లో తనదైనా ముద్ర వేసుకున్నారు.అంతేకాకుండా ఎమ్మెల్సీ కవితకు అత్యంత దగ్గర సన్నిహితుడిగా వంగళ శ్రీనివాస్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన తెలంగాణ జాగృతిలో అనేక కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్సీ కవిత దగ్గర ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ప్రస్తుతం వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆది శ్రీనివాస్ కు మరింత బలాన్ని చేకూర్చారు.దీంతో ఆది శ్రీనివాస్ కు మరింత బలం చేకూరింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా తమ యొక్క ప్రచారాన్ని పట్టణంలో, నియోజకవర్గ గ్రామాల్లో భారీగా చేపడుతున్నారు.ఇది ఇలా ఉండగా వేములవాడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ప్రచారంలో భాగంగా మొన్న బండి సంజయ్ కి ఆహ్వానం పలికారు. బండి సంజయ్ రాకతో బిజెపి శ్రేణుల్లో జోష్ అందుకొని పార్టీ బలం రెండవ స్టానానికి చేరుకుంది.ఈ రెండు పార్టీలు ముందంజలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికి మరియు ఇతరత్ర పార్టీలో చివరి స్థానానికి చేరుకున్నాయి.దీంతో పట్టణంలోని పార్టీలు సువ్వా నేనా అంటూ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నాయి.ఒకవైపు వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీని ఈ నెల 25 తేదీన వేములవాడ కు ఆహ్వానించారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం నెలకొంది.ఇది ఇలా ఉండగా మరొక వైపు బీజేపీ పార్టీ తరుపున యూపీ సీఎం ఆదిత్యనాథ్ యోగి, బిఆర్ఎస్ పార్టీ తరపున సీఎం కేసీఆర్ పట్టణానికి విచ్చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి కాంగ్రెస్ పార్టీ మాత్రం విజయానికి దగ్గరగా ఉన్నటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దపల్లి జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం.

**ఆర్ ఎఫ్ సి ఎల్ అవినీతిపరుడు కేసీఆర్ దత్తపుత్రుడు పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు సీఎం కేసీఆర్ చెప్పాలి.**
**రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్ సీఎంకు సూటిగా ప్రశ్న.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 23/అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలైన మంథని పెద్దపల్లి రామగుండం నియోజకవర్గ లలో కాంగ్రెస్ పార్టీ విజయదుందిరోగించబోతుందని కాంగ్రెస్ విజయం ఖాయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు గురువారం గోదావరిఖని దుర్గా నగర్ లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ టిఆర్ఎస్ ప్రభుత్వం పై విరక్తి చెందారని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అంతా అవినీతిమయమైందని ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లన్నీ కాళేశ్వరం కు తరలించి రామగుండం లోని రెండు మండలాలకు తాగునీరు సాగునీరు అందించకుండా చేశారని ఆయన అన్నారు. నేడు జరగబోయే సీఎం కేసీఆర్ సభ లో పాల్గొనే సీఎం కేసీఆర్కు ఆయన కొన్ని అంశాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రామగుండాలి గడ్డ చేయకుండా ఓసిపి 5 దగ్గర కుర్చేసుకుని కూర్చుంటున్నా సీఎం కేసీఆర్ నేడు బొందలగడ్డగా ఎందుకు మార్చారని రామగుండం బి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణ ఎందుకు చేపట్టలేదని బిపిఎల్ పవర్ ప్లాంట్ ఊసే లేదని ఆర్ఎస్సి ఆత్మహత్యలపై ఇప్పటివరకు చర్యలు లేవని వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన అవసరం కేసీఆర్ ఉందని ఆయన ప్రశ్నించారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు బ్రమరదం పడతారని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ విలేకరుల సమావేశంలో రాజ్ ఠాకూర్ తో పాటు ఎల్లయ్య రవికుమార్ టి శ్రీనివాస్ బాలరాజు ఉల్లంగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మంత్ షిండే గెలుపు కొరకు కార్యకర్తల ప్రచారం జోరు

**మద్నూర్ /నవంబర్ 23(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



జుక్కల్ బి. ఆర్. ఎస్. అభ్యర్థి హన్మంత్ షిండే గెలుపు కొరకు మద్నూర్ కేంద్రంలో స్థానిక కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. స్థానిక సర్పంచ్ ధరస్వార్, మైనారిటీ నాయకులు సౌలే మియా, సుల్తాన్ ఆధ్వర్యంలో ముస్లిం విధులలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు వాడ వాడకు, ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి 4వ విజయం అందించాలని ఓటర్లను కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, హన్మంత్ షిండే చేసినటువంటి అభివృద్ధి పనులను, పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, తదితర అంశాలు వాడ వాడ కు తిరుగుతూ కారు గుర్తుకే మన ఓటు, హన్మంత్ షిండే గెలుపుకు మనమందరం భాగస్వామ్యం కావాలనిఓటర్లను వేడుకోవడం జరిగింది. షాదీ ముబారక్ లాంటి పథకాలు వలన పేద కుటుంబాలకు కలుగుతున్నాట్టువంటి లాభాలను తెలియ జేసి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వేసి సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సురేష్, మైనారిటీ నాయకులు సౌలే మియా, సుల్తాన్ వాడ వాడ కు ఇంటింటికి తెలియ జేశారు.. ప్రచారా కార్యక్రమం లో మద్నూర్ కేంద్ర నాయకులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కాంగ్రెస్ సభను విజయ వంతం చేయండి

హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 23(అక్షరం న్యూస్) అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విజయాన్ని కాంక్షిస్తూ.. ఈ నెల 24న హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రం లో జరగనున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం సభ స్థలి వద్ద పొన్నం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సభకు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి భారీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని హుస్నాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న పల్లా...

- **గ్రామాల్లో హామీల వర్షం...**
- **ఆటపాటలు, కోలాటంతో మార్మోగిన పల్లెలు..**
- **జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి...**

బచ్చన్నపేట/నవంబర్23/అక్షరం న్యూస్:

జనగామ నియోజకవర్గం ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి, కొడవటూరు, కేసిరెడ్డి పల్లి, బోనకొల్లూరు, లక్ష్మాపూర్ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయ కులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామాల్లో బతుకమ్మ లతో, కోలాటం ఆటపాటలతో, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రచారంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను గెలిచిన తక్షణమే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరితో పాటు అతడి కుమారులు 2004 నుంచి ఈ నియోజవర్గాన్ని దోచుకోవడం ప్రారంభించారన్నారు. ముఖ్యంగా చేర్యాలను మొత్తం లూటీ చేసిన ఆయన ఇప్పుడు జనగామ నియోజకవర్గాన్ని మొత్తం దోచుకోవాలని కుట్రలు పన్నుతున్నాడన్నారు. జనగామ ప్రజలు చైతన్యవంతులని, గతంలో చేర్యాలను దోచుకున్నట్లు జనగామను లూటీ చేయాలని చూస్తే తప్పకుండా అడ్డుకుని గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి





తో పాటు ఇద్దరు కుమారులు అసత్యాలను ప్రచారం చేస్తూ ఇక్కడి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, చైతన్యవంతులైన ప్రజలు ఇక్కడ వారి ఆటలను సాగునివ్వరన్నారు. చేర్యాలలో రూ.300 కోట్ల విలువజేసే భూములను వెంచర్లు చేశారని, ఎస్టీ, ఎస్సీ రైతుల నుంచి జీపీఏ చేసుకుని వారందరికీ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. సమస్యలను విడతల వారీగా పూర్తి చేస్తానన్నారు.

**- కొమ్మూరి అక్రమాలను బయటపెడుతాం..**

మొదటగా సొంతంగా ఏడూ ఎకరాలు ఉన్న కొమ్మూరి కి ప్రస్తుతం ఇన్ని ఆస్తుల ఎలా సంపాదించావో సమాధానం చెప్పాలన్నారు. అక్రమాలను త్వరలోనే బయట పెట్టె రోజులు వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మండలం అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ, ఎంపీటీసీలు నీల శైలజ రమేష్, కర్ణాల వేణుగోపాల్, కేసి రెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్, సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి, మండల నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడి జితేందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు కంతి జగన్, బోనకొల్లురు సర్పంచ్ మీసా ఐలమల్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు రవి, నాయకులు బాపిరాజు, భాస్కర్, మధుసూదన్ రెడ్డి, షాదుల్లా బాబా, సాగర్, సంతోష్, అంబాదాస్, రాజమౌళి, వినోద్, చిక్కుడు మల్లేశం, మీసా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన చొప్పదండి మున్సిపల్ చైర్మన్

- **కాంగ్రెస్ పార్టీ లో చేరిన చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ**
- **చొప్పదండి మాజీ ఎంపీపీ గుర్రం భూమా రెడ్డి**
- **ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో చేరిక**
- **భూమారెడ్డి చేరికతో చొప్పదండి లో కాంగ్రెస్‌కి బలము**

చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 23 (అక్షరం న్యూస్

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, వారి భర్త మాజీ ఎంపీపీ గుర్రం భూమా రెడ్డి గురువారం రోజున ఎమ్మెల్సీ , మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.గత 15 రోజుల నుంచిమున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, వారి భర్త గుర్రం భూమా రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరుతన్నారని చొప్పదండి లో ఊహగనాలు వస్తున్న నేపథ్యంలో గురువారం రోజున ఆయన కాంగ్రెస్ పార్టీ లో చేరటం తో ఊహగానాలు నిజం అయినట్టు అయింది. భూమా రెడ్డి కాంగ్రెస్ లో చేరటం తో కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలాన్ని చేకూర్చినట్టు అయింది. ఇది ఎంతో కొంత చొప్పదండి పట్టణం తో పాటు, మండలం లో బీఆర్ఎస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది.గుర్రం భూమా రెడ్డి రాజకీయ నేపథ్యం ను తీసుకుంటే గుర్రం భూమారెడ్డి తండ్రి గుర్రం చిన్న ఎల్లారెడ్డి ముప్పై సంవచ్చరాల పాటు చొప్పదండి సర్పంచ్ గా 1992 వరకు పని చేశారు. 1995 లో గుర్రం భూమారెడ్డి మొట్ట మొదటి సారిగా చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందారు. 1999పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి బీజేపీ ఎంపీ అభ్యర్థి సిఎచ్ విద్యాసాగర్ రావ్ కి మద్దతు ఇచ్చినాడు. ఆ ఎన్నికల్లో విద్యాసాగర్ రావ్ గెలుపొంది కేంద్రం లో మంత్రి పదవి పొందటం తో పాటు, విద్యాసాగర్ రావ్ చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం లో బీజేపీ పార్టీ లో అప్పటి పరిస్థితి ల్లో తన అనుచర వర్గాన్ని పెంచుకోవటం లో భాగంగా అప్పటి చొప్పదండి సర్పంచ్, తనకు 1999 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన భూమా రెడ్డికి చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం లో అత్యంత ప్రాదాన్యత ఇచ్చి బీజేపీ కరీంనగర్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టాడు. అలాగే చొప్పదండి నియోజకవర్గం లో బీజేపీ పార్టీ లో భూమారెడ్డి కి పూర్తి స్వేచ్ఛను ఇచ్చినాడు. 1999 నుంచి 2004 మధ్య విద్యాసాగర్ రావ్ కేంద్ర మంత్రిగా పని చేసిన సమయం లో చొప్పదండి కి వచ్చిన విద్యా సాగర్ రావ్ మూడు నాలుగు సార్లు చొప్పదండి పట్టణంలోని భూమారెడ్డి ఇంటికి వచ్చినాడు అంటే భూమారెడ్డికి ఎంత ప్రాధాన్యత ను ఇచ్చినాడో అర్థం అవుతుంది. అలాగే భూమారెడ్డి కూడా రాజకీయం గా విద్యాసాగర్ రావ్ అండదండలతో ఎంతో ఎదిగాడు. ఎంతలా అంటే చొప్పదండి నియోజకవర్గం లో అప్పటి కేంద్ర మంత్రి విద్యాసాగర్ రావ్ తో ఏదయినా పని చేయించుకోవాలంటే భూమారెడ్డిని కలిస్తే పని అవుతుంది అనేంత ఎదిగాడు. 2005 లో హెూరాహెూరీగా జరిగిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎన్నికల్లో గుర్రం భూమారెడ్డి పీఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. 2004 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విద్యాసాగర్ రావ్ ఓడిపోవడం తో 2006 లో తెలుగుదేశం పార్టీ లో చేరారు. తర్వాత 2006 జులై లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో భూమారెడ్డి భార్య గుర్రం నీరజ టీడీపీ పార్టీ తరపున జడ్పీటీసీ గా ఎన్నికయ్యారు. తర్వాత భూమారెడ్డి 2014 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు టీఆర్ఎస్ పార్టీ లో చేరి చొప్పదండి ఎంపీపీ స్థానం జనరల్ కి రిజర్వ్ కావటం తో చొప్పదండి పట్టణం లోని మూడవ ఎంపీటీసీ స్థానం నుండి ఎంపీటీసీ గా గెలుపొంది





చొప్పదండి ఎంపీపీ గా ఎన్నికయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా బోడిగే శోభ గెలుపొందటము, అలాగే రాష్ట్రం లో తెరాస అధికారం లోకి రావటం తో ఎమ్మెల్యే భోడిగే శోభ సహకారం తో చొప్పదండి పట్టణం లో, చొప్పదండి మండలం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమం లు చేసినాడు. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు చొప్పదండి నియోజకవర్గం లో జరిగిన అనూహ్య పరిణామం ల నేపథ్యంలో భోడిగే శోభకు వ్యతిరేకం గా అలాగే తెరాస పార్టీ కే మద్దతు ఇచ్చి 2018 ఎన్నికలో తెరాస అభ్యర్తి అయిన సుంకే రవి శంకర్ కే మద్దతు ఇచ్చాడు.

చొప్పదండి పట్టణం 2018 లో మున్సిపాలిటీలో గా ఏర్పడటం, 2020 లో జరిగిన ఎన్నికల్లో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ మహిళ కి రిజర్వ్ కావటం తో భూమారెడ్డి భార్య గుర్రం నీరజ చొప్పదండి పట్టణం లోని 5వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికయ్యి చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అయితే ఇదే ఎన్నికల్లో గుర్రం భూమారెడ్డి కూడా 1 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింది. ఈ ఒకటవ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో భూమారెడ్డి ని ఎన్నికల్లో ఓడించాలని అనుకున్న వారందరు భూమారెడ్డికి వ్యతిరేకం గా పనిచేయడం తో భూమారెడ్డి ఓడిపోవడం జరిగింది. అంతే కాకుండా భూమారెడ్డి తన భార్య మున్సిపల్ చైర్మన్ కావాలని పట్టణంలోని మిగతా 13 కౌన్సిలర్ స్థానాలు తిరగడం, ప్రచారాన్ని తన భుజాలపై వేసుకోవటం తో తను నిలుచున్న ఒకటవ వార్డులో ఓడి పోవటం జరిగింది.

అప్పటి నుంచే స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే కి, భూమారెడ్డి కి పలుమార్లు ఇద్దరి మధ్య దూరం పెరగటం, మళ్ళీ వారు కలుసుకోవటం పరిపాటు అయ్యింది. అయితే కొన్ని రోజులుగా భూమారెడ్డి రాజకీయ కార్యక్రమం లకి దూరంగా వుంటున్నాడు.

అయితే గత పదిహేను రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ లో చేరినాడని వార్తలు రావటం, ఆ వార్తలను భూమ్రేడ్డి కొట్టి వేసి తాను కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని చెప్పినారు.

అయితే అనూహ్యముగా గురువారం రోజున జీవన్ రెడ్డి సమక్షంలో లో భూమారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరటం తో చొప్పదండి పట్టణం తో పాటు చొప్పదండి మండలం లో కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలాన్ని చేకూర్చినట్టు అయ్యింది.అయితే భూమారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరటం తో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లో వున్న వారు తమ పరిస్థితి ఏమిటన్నది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల దగ్గర చర్చించి నట్లు సమాచారం.

ఏది ఏమైనా భూమారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరటం చొప్పదండి పట్టణం తో పాటు మండలం లో అధికార బీర్ఎస్ పార్టీ కి ఎంతో కొంత నష్టం నే అని చెప్పవచ్చును ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం , తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్.. పల్లె పల్లెకు యశస్విని రెడ్డి..

- **ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుల లాగా కృషి చేయాలి...యాసారపు కృష్ణ..**

మహబూబాబాద్/ పెద్దవంగర/ నవంబర్23/అక్షరం న్యూస్/.

పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో పాకనాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు అయ్యే గ్యారంటీ పథకాలతో పాటు, కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు యాసారపు కృష్ణ వివరిస్తూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఝాన్సీ యశస్విని రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. వారు రాజకీయాల్లో లేని సమయంలోనే నియోజకవర్గంలో స్కూలు, హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఉపాధి హామీ కూలీలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ చేయబోతున్నటువంటి అభివృద్ధి పథకాలను గురించి వివరించారు. పాలకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థియశస్విని ఝాన్సీ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికులు లాగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పాకనాటి రామకృష్ణా రెడ్డి, ఉపేందర్ రెడ్డి, యాసరపు రవి, జలగం రమేష్, సోమయ్య, యాసరపు వీరయ్య, ప్రవీణ్, కొమ్ము మురళి, బిక్షం,సోమన్న, ముసుగు మహేందర్, గూడెల్లి సుధాకర్, జలగం భూపాల్, రామ్మూర్తి, మహేందర్, సందీప్, నవీన్, నాగేష్, శ్రీకాంత్, రాంపాక యాకయ్య, వినయ్, శ్యామ్,అరుణ్,సాయి,కార్తీక్, అజయ్,మహేష్,ప్రశాంత్,వెంకన్న, శీను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ యువ నాయకులు

- **చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ సమక్షంలో చేరిక**
- **పార్టీ లో చేరిన రొడ్డవేణి రాజు, తాటిపల్లి సంతోష్ గుప్తా,మంద రవి**



చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 23(అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో పలువురు బీజేపీ యువ నాయకులు రొడ్డవేణి రాజు, తాటిపల్లి సంతోష్ గుప్తా, మంద రవి తదితరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, అలాగే చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే రవి శంకర్ నియోజకవర్గం లో, ముఖ్యంగా చొప్పదండి పట్టణంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నామని అన్నారు.

## వివావ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశేర్వదించిన శ్రీమతి విజయశాంతి



హన్మకొండ జిల్లా /మోలుగు రోడ్డు /అక్షరం న్యూస్ :హన్మకొండ జిల్లా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించిన అనంతరం ములుగు రోడ్డు ఆరేపల్లి వద్ద ఉన్న వజ్ర గార్డెన్స్ లో ఈరోజు జరిగిన వివావ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాం పెయినర్ శ్రీమతి విజయశాంతి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి , టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన పల్లా...



బచ్చన్నపేట/నవంబర్23/అక్షరం న్యూస్:

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి లో జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. యూత్ అధ్యక్షుడు మామిడాల సాగర్ ఇటీవలే అనారోగ్యంతో ఉన్న క్రమంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించారు. సాగర్ ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రేషన్ కార్డు పట్టుకొని నీలిమ హాస్పిటల్ వెళ్తే ఉచిత వైద్యంతో పాటు అవసరమైతే ఆపరేషన్ లు కూడా చేస్తారని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# చెల్లని కరెన్సీ నోటు కేసీఆర్ ....





- ఆత్మగౌరవం పేరిట ప్రజలను వంచించిన నాయకుడు ఈటెల ...
- దొరల పాలన పోవాలి ....సమూల మార్పు రావాలి .
- పోరాటాల గడ్డ ...హుజురాబాద్ అడ్డా ....
- తెలంగాణలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి .....

కరీంనగర్/హుజురాబాద్/నవంబర్)23

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు చెల్లెని కరెన్సీ నోటు అని చెల్లని కరెన్సీ నోటును జేబులో పెట్టుకుంటే జైలుకు వెళ్లడం ఖాయమని టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు .గురువారం రోజు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా విజయభేరి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవంత్ రెడ్డి అశేష జన సందోహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో బలిదానాలపైన ఏర్పడ్డ తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మారుస్తానంటూ ఉత్తర రాకుమారా ప్రగల్బాలు పలికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చాడని తీవ్రంగా దుయ్యబట్టారు .విద్యార్థుల బలిదానాలను ఆపాలనే సంకల్పంతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే అలాంటి తెలంగాణలో కెసిఆర్ దొరల పాలన సాగిస్తూ నిరుద్యోగులను ,ఉద్యోగులను నయవంచనకు గురి చేస్తూ నీరో చక్రవర్తి లా తయారయ్యాడని ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో సమూల మార్పు రావాలి .... దొరల పాలన పోవాలి అంటే ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు .

### ఆత్మగౌరవం పేరిట హుజరాబాద్ ప్రజలను నయవంచన కు గురిచేసిన ఈటెల .....

ఏడుసార్లు హుజరాబాద్ లో ఎమ్మెల్యే గెలిచిన ఈటెల రాజేందర్ ఆత్మగౌరవం పేరిట గెలిచి ప్రజలను నయవంచన గురి చేశాడని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి నయా పైసా నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురాలేని అసమర్ధ నాయకుడని ఈటెలకు చురకాల అంటించారు .హుజరాబాద్ అభివృద్ధిని మరిచి హుజురాబాద్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని కూట్లేరాయి తీయలేనివాడు ఎట్లే రాయి తీస్తా అన్న చందంగా హుజురాబాద్ ప్రజలను విడిచి గజ్వేల్ లో పోటీ చేయడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా దుయ్యబట్టారు .రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు .మాయమాటలు ప్రజలను నయవంచన గురి చేసేందుకు వస్తున్న బారాస , భజాపా పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టి తగిన గుణపాఠం చెప్పాలన్నారు .

### పోరాటాల గడ్డ హుజురాబాద్ ....

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోరాటాల గడ్డగా పేరొందిన హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నో ఉద్యమాలకు పెట్టింది పేరు .ఇక్కడి మట్టిలో ఎంతోమంది నాయకులు జాతీయ రాజకీయాలను శాసించిన మహోన్నత వ్యక్తులను కలిగిన గడ్డ హుజరాబాద్ గడ్డ అని కితాబునిచ్చారు .అలాంటి గడ్డపై కోవర్టులు పోటీ చేయాలని చూస్తున్నారు అలాంటి కోర్టులకు చైతన్యవంతమైన హుజురాబాద్ ప్రజలు తమ ఓటు హక్కుతో గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు .మీ కోరిక నెరవేరాలన్న,కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావాలన్న డిసెంబర్ 9 వరకు ఇదే ఉత్సాహం కొనసాగించాలి . హుజూరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని నాతో పాటు కోదండ రామ్ ,బాల్మురు వెంకట్ లు వచ్చారు .పార్టీ విస్తృత ప్రయోజనాల కోసం వెంకట్ ఇక్కడి అభ్యర్థి నీ గెలిపించాలని వచ్చారు .

### ఈ ఎన్నికలు అషామాశి ఎన్నికలు కాదు ....

రాజరికపు పాలన ఉండాలా వద్దా అనే అంశాన్ని తెల్చనున్న ఎన్నికలుఅని ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పి వి జిల్లా అని ఈ ప్రాంత అభివృద్ధి కి పాటు పడ్డ నాయకులు ఎం ఎస్ ఆర్ చో క్కరావు,ఇతర పార్టీ వ్యక్తి ముద్దసాని దామోదర రెడ్డి లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు కానీ దొంగ ఏడ్పులు చేర్చిన ఈటల రాజేందర్ ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తీవ్రంగా దుయ్యబట్టారు .ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆషామాషీ ఎన్నికల కావు అని దొరలకు ,ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఎన్నికల్లో ప్రజలే గెలవాలని రేవంత్ రెడ్డి అన్నారు .

### ఇక్కడ కోవర్ట్ నాయకులు ఎక్కువ ....

కే సి ఆర్ తో యుద్ధం చేసి గెలిచిన ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వము నుండి ఏమైనా నిధులు తెచ్చారా ఇంకొక ఆయన ఉన్నాడు నమ్మి నాన పోస్తే పుచ్చు బుర్రలు అయినట్లు ఎంఎల్ సి పదవి కోసం ,కమిషన్ ల కోసం పార్టీ కి ద్రోహం చేశాడు .ఎం ఎల్ ఏ కంటే ఎం ఎల్ సి పదవి పెద్దది కానీ దొర గారి గడిలో గ్లాస్ లో మందు పోయవచ్చు అనే ఉద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాడు అంటూ కౌశిక్ రెడ్డికి చురకలాంటించారు .ఇద్దర్నీ చూసారు మీరంతా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి వోట్ వేయండి .మా పార్టీ గెలిచిన తర్వాత పి వి జిల్లా ను ప్రకటించే బాధ్యత ప్రణవ్ తీసుకుంటాడు

### మచ్చ లేని కుటుంభం నుండి వచ్చిన వ్యక్తి ప్రణవ్

కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి గతములో ఎలా అభివృద్ధి జరిగింది అలానే నేను దగ్గరు0డి అభివృద్ధి చేస్తాను .ఈ పదేళ్ల కాలములో రాష్ట్రములో దాదాపు 30 లక్షల మంది నిరుద్యోగులు పెరిగారు.నిరుద్యోగుల బాధలను చూడలేక ప్రభుత్వం మెడలు వంచి బాధ్యులను జైల్ కు పంపింది బాల్మూర్ వెంకట్ అని ,30 లక్షల మంది నిరుద్యోగులు ఈ కురుక్షేత్రము లో ముందు ఉండికే సి అర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు .మచ్చలేని కుటుంబం నుంచి వచ్చిన వోడితల ప్రణవ బాబుకు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ తమ ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో తెజాసా అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఎన్ఎస్ యుఎస్ స్టేట్ ప్రెసిడెంట్ బల్మూర్ వెంకట్ నరసింహారావు ,ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఈఎస్ స్టేట్ ప్రెసిడెంట్ మధు యాదవ్ ,పీసీసీ కమిటీ మెంబర్ దాసరి భూమయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం ,కిసాన్ సెల్ మాజి అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు .

# సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చింది సీఎం కేసీఆర్

- కార్మికుల అంటే ఎనలేని అభిమానం.
- వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించింది సీఎం కేసీఆర్
- నేడు జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి.
- టీబీజీకెఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 23/అక్షరం న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తూ కార్మికుల అంటే ఎనలేని ప్రేమాభిమానాలు చూపిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజాభిమానాన్ని కార్మిక వర్గ అభిమానాన్ని చురగొంటున్నారని కార్మికుని బిడ్డ రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే పోరుకంటి చందర్ ను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించి అభివృద్ధిని కాంక్షించడం కోసం ప్రతి ఒక్కరు కారు గుర్తుకేసి గెలిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు అన్నారు గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్రావు తో పాటు యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కె మల్లయ్యలు మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాలైన ఐఎన్టీయూసీ ఏఐటియు సి లు గుర్తింపు కార్మిక సంఘం గా ఉండి సింగరేణి కార్మికుల డిపెండెంట్ వారసత్వ ఉద్యోగాలను పోగొట్టారని డిపెండెంట్ ఉద్యోగాల కోసం కెసిఆర్ కార్మికుల తో ఉద్యమ పోరాటాలు నిర్వహించి ఒక్క బొగ్గు పేల్ల కూడా బయటికి రా వద్దని సింగరేణి యాజమానికి అల్టిమేట్ ఇవ్వడంతో ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కారుణ్య నియామకాల ద్వారా డిపెండెంట్ ఉద్యోగాలు పరసత్వ ఉద్యోగాలు వచ్చాయన్నారు శుక్రవారం గోదావరిఖని సింగరేణి స్టేడియం ల జరిగే

ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు కార్మిక వర్గం తరలిరావాలని సభను విజయవంతం చేయాలని కోరారు సింగరేణి వ్యాప్తంగా విస్తరించి ఉన్న 11 నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సింగరేణి కార్మిక వర్గం కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే సింగరేణి నట్టేట మునిగినట్టేనని సింగరేణి కార్మికుని బిడ్డ అయిన కార్మికుల సమస్యలు తెలిసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మెడికల్ కాలేజ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం జిల్లా కోర్టులో ఉండాల్సిన జడ్జిలలో జిల్లా కోర్టు భవనాలను ఇక్కడికి రప్పించి ప్రజలకు అందుబాటులో పాలను అందిస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎంగా రామగుండం నియోజకవర్గం లో కోరుకంటి చందర్ను మళ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అసెంబ్లీకి పంపించాలని కార్మికులకు సంబంధించిన ఐటీ రిటర్న్ రద్దు చేసేందుకు కృషి చేస్తారని సీఎం బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరావు ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కే మల్లయ్య రామగుండం ఏరియా వన్ వైస్ ప్రెసిడెంట్ గంద్ర దామోదర్ రావు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జావిద్ భాష ఫిట్ సెక్రటరీలు దాసరి నరసయ్య యూనియన్ నాయకులు నూనె కొమరయ్య జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



## యస్ సి మాదిగ కులస్తులకు ఓటు విలువ గురించి వివరించి చెప్పిన తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్

కరీంనగర్ జిల్లా బ్యూరో,23 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం లోని కొత్తపల్లి గ్రామ స్తులైన అంబేద్కర్ కాలనీకి సంబంధించిన ఎస్సీ మాదిగ కులస్తులతో తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి అమర్ నాథ్ మాట్లాడుతూ వారి ఓటు విలువల గురించి బాబాసాహెబ్ అంబేద్కర్ మన ఓటుకు ఇంత ప్రాధాన్యత కల్పించిన విషయం తెలియజేస్తూ మన ఓట్లను మందుకు, డబ్బులకు అమ్ముకోకుండా, మనము ప్రలోభాలకు లొంగకుండా, స్వచ్ఛందంగా ఓటు వేసినట్టయితే, మనలను ఐదు సంవత్సరాలు పరిపాలించేటువంటి నాయకుడు ఎన్నుకోబడతాడని, మనం ఈ విధంగా మన ఓటు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకోకపోతే రాబోయే ఐదు సంవత్సరాలు మనల్ని ఇబ్బందులు పెడుతూ, మన భూములు గుంజుకుంటూ, మనపై తప్పుడు కేసులు పెట్టించుకుంటూ, వారు మనపై ఆధిపత్యం చేస్తారని, మనకున్న ఓటు విలువ చాలా గొప్పదని ఈ యొక్క ఓటును సక్రమంగా వినియోగించినట్టయితే, మన జీవితాలు మారుతాయని, ఐదు సంవత్సరాల వరకు అట్టి నాయకుడు మనకు భద్రతగా ఉంటాడని తెలియజేయడం జరిగిందన్నారు, ఈ రోజు మనం ప్రశాంతంగా ఉన్నామంటే భారతదేశంలో బార్డర్లపై మన దేశ సైనికులు మనల్ని కాపాడుట కొరకు ఉన్నందున, ఈరోజు ఇక్కడ మనం భద్రంగా ఉన్నామనే విషయం తెలుసుకొని అదే విధంగా మనం మంచి నాయకున్ని ఎన్నుకున్నట్లయితే రేపు ఐదు సంవత్సరాల వరకు మనం ఎలాంటి బాధలు లేకుండా ఉంటామన్న విషయాన్ని మీరు ఆలోచించుకొని 30 వ తారీకు నవంబర్ రోజున ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఎన్నికలలో మనము ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మన సొంత నిర్ణయంతో, ఆలోచనతో ప్రతి ఒక్కరూ వారి, వారి పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఓటు వేయాలని మీకున్న ఓటు హక్కును తప్పకుండా వినియోగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్ వారికీ సూచించడం జరిగింది అని తెలిపారు.



## సుంకే రవిశంకర్ బొడిగ శోభ అసమర్ధులు

కరీంనగర్ జిల్లా బ్యూరో,23 నవంబర్ (అక్షరం న్యూస్):

సమర్ధుడైన డాక్టర్ మేడిపల్లి సత్యం ను గెలిపించండి. డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ, చొప్పదండి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులుకనకం వంశీ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేలు అయినటువంటి రవిశంకర్ మరియు బోడిగా శోభ అసమర్థత వలన చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో లెదర్ ఫ్యాక్టరీని స్టేషన్ఘన్పూర్ కు తరలించి 20 వేల మంది చొప్పదండి నియోజకవర్గం నిరుద్యోగ యువత కు ఉద్యోగాలను దూరం చేసింద్రని అన్నారు .సుంకే రవిశంకర్ బొడిగ శోభను చిత్తు చిత్తుగా ఓడించాలని తెలిపారు, మాయ మాటలు చెప్పి అధికార దాహంతో దొంగ మార్గంలో ఓట్లు వేయించు కునే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని ఈ ఎన్నికల్లో సమర్ధుడైన ఎలాంటి మచ్చలేని మనిషి డాక్టర్ మేడిపల్లి సత్యం ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరుకు చేతులెత్తి వేడుకుంటున్నాము దళిత సంఘాల రాష్ట్ర నాయకులు నల్లల శ్రీనివాస్ దళిత విద్యార్థి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రేణిగుంట బాపురాజు దళిత సంక్షేమ సంఘం చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ పాల్గొన్నారు.



## భార్యతో గొడవ.... భర్త ఆత్మహత్య

హనుమకొండ/అత్మకూర్,నవంబర్ 23, అక్షరం న్యూస్.

భార్య తనతో గొడవ పడిందని భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్మకూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రాజేష్ రెడ్డి కథనం ప్రకారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన బండి రాజు (35) అతని భార్య సునిత భర్త రాజుతో బుధవారం రాత్రి గొడవ పడింది.. ఆ గొడవ తో మనస్థాపం చెందిన రాజు గురువారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు. సమాచారం అందిన వెంటనే ఎస్సై రాజేష్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని తండ్రి బండి సార మల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.



## బీసీ బిడ్డను ఒక్కసారి ఆశీర్వదించండి -డా.కాళీ ప్రసాద్ రావు. -వర్షంలో ను బిజెపి అభ్యర్థి జోరుగా ప్రచారం..

హనుమకొండ/ఆత్మకూర్,నవంబర్ 23,అక్షరం న్యూస్.

బీసీ బిడ్డను ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే జీవితాంతం సేవ చేస్తానని పరకాల బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. గురువారం ఆత్మకూర్ దామేర మండలాల్లో కొత్తగట్టు, ఊరుగొండ, సీతారాంపురం గ్రామాల్లో వర్షంలో సైతం జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డాక్టర్ కాళి ప్రసాదరావు మాట్లాడుతూ... తెలంగాణలో రెండు శాతం జనాభా కలిగిన రెడ్డిలు, వెలమ దొరలు రాజ్యాధికారం చేజిక్కించుకొని బీసీలను అణగ దొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ముందస్తుగా ప్రకటించడం అభినందనీయం అన్నారు. బీసీలు అంతా ఒక్కటే బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కొత్తగట్టు గ్రామంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే క్రషర్లు లేకుండా చేసి దుమ్ము ధూళి నుండి గ్రామస్తులను కాపాడుతానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే పరకాల నియోజకవర్గం లోని ప్రజలందరికీ ఉచితంగా150 పడకల గార్డెన్ ఆస్పత్రిలో వైద్య సేవ ల అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి రెండు సార్లు ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి నర్సంపేట నుండి గెలిచి ఇక్కడికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లెల్ల మురళి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన బిజెపి నాయకురాలు డాక్టర్ చెన్నమనేని దీప..!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 23 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వికాస్ రావు సతీమణి డాక్టర్ చెన్నమనేని దీప అయ్యప్ప దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దీక్షను తీసుకున్న స్వాములు ఎంతో నిష్ట నిబంధనల తో దీక్ష తీసుకోవడం సనాతన ధర్మం పెంపొందించడమే అవుతుంది. ఎంతో కఠిన నియమాలమాలైన అయ్యప్ప స్వాములు మాల ధరించి 41 రోజు నిష్ఠతో స్వామివారిని ఆరాధించి ఇరుముడి నెత్తిన ధరించి స్వామివారికి నేతితో అభిషేక చేయించడం గొప్ప అనుభూతి అన్నారు. నాలుగు సంవత్సరాలుగా ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ప్రతి గ్రామాలలో మండల కేంద్రాలలో ప్రతిమ శుద్ధ జల కేంద్రాలు మండలానికి అంబులెన్స్ లేక కార్యక్రమాలు ప్రతిమ ట్రస్ట్ ద్వారా నిన్ను సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అధికారం లేకుండానే ఇన్ని సేవలు చేస్తే వికాస్ అధికారంలోకి వస్తే మరెన్నో మహాతర కార్యక్రమాలు చేస్తారని ఆమె అన్నారు ఆమె వెంట విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశం, బిజెపి నాయకులు అన్నారం శ్రీనివాస్, గుండం బాలు,సింగిరెడ్డి కర్ణాకర్ రెడ్డి,, కన్నె స్వాములు,కత్తి స్వాములు, గురు స్వాములు తోటపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గడపగడప ప్రచారం



కొడకండ్ల, నవంబర్23(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేసే 6 గ్యారెంటీలపై గురువారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరు గొమ్ముల ప్రవీణ్ రావు,మండల అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తినియోజకవర్గం అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్లా,మాజీ ఉపసర్పంచ్ వనం మోహన్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి, మహిళా అధ్యక్షురాలు శ్రీ వర్ణ, యూత్ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, పృధ్వి,కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ రెడ్డి,ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్,శివమ్మా,ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు హరగోపాల్,దేశ గాని కుమార్,అశోక్,కనకయ్య, ఉప్పలయ్య,వెంకన్న,దేవేందర్ పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సిపిఐ అండ





- టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు : చాడ వెంకట రెడ్డి
- మీతో నా అనుబంధం 45 ఏండ్లు నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయం
- నవంబర్ 30న కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి : కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.23/ అక్షరం న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సిపిఎం, టీడీపి, టీజేఎస్, ప్రజాపంతా బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు పాల్వంచ పట్టణ కరకవాగు, సీతారామపట్నం, గట్టాయిగూడెం, వడ్డుగూడెం, శ్రీనగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, నవభారత్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బిసి వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్థ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన [illegible] నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసునీ, కూనంనేని సాంబశివరావు నిబద్ధత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే అని అన్నారు. అనంతరము ప్రతి వార్డ్ లో మహిళలు యువకులు వృద్ధులు నీరాజనాలు పట్టారు.

### కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారు

సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుని పేదల బడుగుల అభ్యున్నతి కొరకు ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. ప్రతి ప్రాంతంలో ప్రతి గడప తనకు తెలుసని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చెబుతారు మళ్ళీ కానరారు కానీ నేను మీ వాన్ని ఈ ప్రాంత నివాసిని మీ కష్టసుఖాల్లో మీ అండగా ఉండే నాయకున్ని, గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కొరకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో 2009 నుండి 2014 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తీసుకువచ్చిన నిధుల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. నాటి అభివృద్ధిపనులను నేటి వరకు కొనసాగించి వాటిని మేమే తీసుకువచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రాంత ప్రజలతో నా అనుబంధం 45 ఏళ్ల నుండి కొనసాగుతుంది. నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతూ, ఎన్నో సంక్షేమ పథకాలను వారి చెంత చేర్చిన ఘనత ఈ ప్రాంత సిపిఐ పార్టీ దేనని చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత తో ప్రజల పక్షాన పని చేసే పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీను, నాగ సీతారాములు, నూకల రంగారావు, టిడిపి కనగాల అనంతరాములు నల్లమల వేణు, వీరమాచినేని రత్నాకర్, పొందూరి నరసింహారావు, వీరమాచినేని నరేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీను కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజాపంత, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## తాటి చెట్టుపై నుండి జారి పడి వ్యక్తి మృతి

**జఫర్ గడ్, నవంబర్23, అక్షరంన్యూస్ :**

జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన నాయిని కుమారస్వామి (57) గురువారం ప్రమాదవ శాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడి అక్కడికక్కడే మృతి చెందటం జరిగింది. గ్రామస్తులు, స్థానిక ఎస్ఐ.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన నాయిని కుమారస్వామి ప్రతి రోజు మాదిరిగా గ్రామంలోని కోరుకోప్పుల లోకేష్ మామిడి తోటలో ఉన్న తాటి చెట్టును ఎక్కి కల్లు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.అక్కడే ఉన్న స్థానికులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి వచ్చి చూడగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి కింద పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నా భర్త మరణం పై ఎవరిపైన ఎటువంటి అనుమానం లేదు అని తెలిపారని ఎస్ఐ.మహేందర్ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని..

- బీసీలు, యాదవ కురుమలు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త టిపి సి సి అధికార ప్రతినిధిడాక్టర్ లోకేష్ యాదవ్ హాజరై ఈ సందర్భంగా

మాట్లాడుతూ....ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదిమంది అభ్యర్థులను 60 శాతం ఉన్న బీసీల తో పాటుగా యాదవ కురుమలు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలను, యాదవ కురుమలను భాగస్వాములు అయ్యేవిధంగా కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని తెలియజేశారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు..

గొర్రెల మేకల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్,రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు మచ్చ శ్రీనివాసరావు యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ లోగిడి వెంకన్న యాదవ్

దుబాకుల వెంకటేశ్వరావు యాదవ్,చేతుల నాగేశ్వరరావు యాదవ్, పల్లెబోయిన చంద్ర యాదవ్,సత్తి వెంకన్న యాదవ్,బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని...

**పలువురికి స్వల్ప గాయాలు..త్రుటిలో తప్పిన ప్రమాదం..**



ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

వైరా మండలం తాటిపూడి గ్రామంలో రోడ్డు ప్రమాదం..మధిర నుంచి ఖమ్మం వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు %ూ 04బఎ%0345 నెంబర్ గల బస్సు - విశాఖపట్నం నుంచి జగ్గయ్యపేట వస్తున్న లారీ ఎదురెదురుగా రావడం వల్ల ఢీకొన్నాయి... ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలు అయ్యాయి... రద్దీగా ఉండే రోడ్డు కావడం వల్ల భారీగా ట్రాఫిక్ జాము అయ్యింది... వెంటనే స్పందించిన వైరా ఎస్సై మేడా ప్రసాద్ తన పోలీస్ సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# సాధించుకున్న తెలంగాణ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఓ దొర చేతిలో బందీ అయింది..

- ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో
- ప్రజారాజ్యాన్ని తెచ్చుకుందాం...
- పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ప్రతిపక్షంలో కేసీఆర్ ఉంటాడు.. అసెంబ్లీలో ప్రతిరోజు చేసిన తప్పులను నిగ్గదీసే కార్యక్రమం ఉంటది..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కామెంట్స్

సాధించుకున్న తెలంగాణ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఓ దొర చేతిలో బందీ అయింది.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది, దొర చేతికి అప్పగించడానికి సామాన్య ప్రజానీకానికి మంచి చేయడానికి.. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆ దొర ఫామ్ హౌస్ నుంచి బయటికి వస్తాడు..

ఎన్నికలు అయిపోతే సామాన్య ప్రజానీకం కష్టాలల్లో ఏనాడు పాలుపంచుకోడు.. ఎన్నికలప్పుడు మాత్రమే ఇంద్రలోకం చంద్రలోకం చూపించి మాయ మాటలు చెబుతాడు ఈ దొర.. ఈ దొర మాయమాటలకు మోసపోతే మళ్ళీ మనం గోస పాలవుతాం..ఇందిరమ్మ రాజ్యంతో మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజారాజ్యాన్ని తెచ్చుకుందాం..

నిత్యం మీతోనే ఉంటా మిమ్మల్ని కాపాడుకుంటూ ఉంటా... ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మీ శీనన్న ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి..

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇప్పటివరకు ప్రజల సొమ్ము దోచుకొని దాచుకున్నాడు... దోచుకొని దాచుకున్న సొమ్ముతో అక్కడ రేవంత్ రెడ్డిని ఇక్కడ నన్ను ఓడించడానికి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.. ఎమ్మెల్యే ఉపేందర్రెడ్డి ప్రజల కోసం బాధపడుతున్నట్లు కన్నీరు కార్చుతున్నారు.. ఒక వ్యక్తి కన్నీరు పెడుతున్నాడని ఆలోచిస్తే రాబోయే ఐదు సంవత్సరాలు మనం ఆ కన్నీళ్లు భరించాల్సి వస్తుంది..

మీరు ఉన్నారనే ధైర్యంతోనే కేసీఆర్ ని ఎండగడుతున్న..

రేపు అసెంబ్లీలో తప్పకుండా అధికారపక్షంలో నేను

# వ్యాపార సముదాయాల్లో పువ్వాడ ప్రచారం...







**ఖమ్మం /తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగరం 37వ డివిజన్ కమాన్ బజార్, కస్బా బజార్ లోని వ్యాపార సముదాయంలో షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. బట్టల దుకాణం, స్టీల్ దుకాణం, ఫాన్సీ, బుక్ స్టాల్స్, రెడీమేడ్స్, మెడికల్ షాప్స్, స్వీట్ షాప్స్, ఎలక్ట్రికల్ దుకాణం ఇలా ప్రతి షాప్ కు వెళ్లి యాజమానులు, అక్కడ పని చేస్తున్న చిరు ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.చిన్నారులు, మహిళలు అజయ్ కుమార్ తో సెల్ఫ్ లు దిగేందుకు ఉత్సాహం చూపారు.

వారికి సెల్ఫ్ ఇచ్చి తనకు ఓటు వేయాలని కోరారు.ఖమ్మం నగరంలో వర్తక, వాణిజ్య వ్యాపారులు సజావుగా సాగేందుకు చిత్తశుద్ధితో పని చేశానని గుర్తు చేశారు.గడచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా ఇక్కడ ఎలాంటి చందాలు, దందాలు లేకుండా ఎవరి వ్యాపారాలు వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు.ముఖ్యంగా ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల మందకొడిగా ఉన్న వ్యాపారాలు వ్యాప్తి చెంది అనేక దుకాణాలు, షోరూమ్స్ ఇక్కడికి వచ్చాయని పేర్కొన్నారు.ఇక్కడ ప్రజలు తమ తమ జీవన విధానాలను అనుగుణంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకుని మంచి స్థితికి వచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు అండగా నిలిచింది అన్నారు.నేను లోకల్.. ఇక్కడి వాడిని.. ఇక్కడే పుట్టిన.. ఇక్కడే పెరిగిన.. ఇక్కడే మెడికల్ కళాశాల, హాస్పిటల్ పెట్టిన. ఖమ్మం పై నాకున్న ప్రేమ అభిమానం బయట నుండి వచ్చిన వ్యక్తులకు ఉండదన్నారు.కేవలం ఎన్నికలప్పుడే వచ్చి వెళ్లిపోయే వాళ్ళను పట్టించుకోవొద్దు అని, గెలిచినా ఓడినా మా కుటుంబం ఖమ్మం లోనే ఉందని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు.

ఖమర్, షౌకత్ అలీ, గార్లపాటి సంతోష్, తౌసిఫ్, వినోద్ లాహోటి, అజీజ్, వీరేష్ గౌడ్, గణేష్, ఫారుక్, గౌరీ, నజిముద్దిన్, ఎస్ కె .షకిన, నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయిక్ ..

ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)



రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయిక్ పేర్కొన్నారు. బుధవారం వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామ పొలిమేర లోనే ఎదురేగి స్వాగతం పలికారు. మహిళలు స్వాగతం పలికి పూలను చల్లుతూ, హారతులిచ్చి స్వాగతం పలికారు. కొణిజర్ల మండలంలోని సింగరాయపాలెం, అల్లీపురం, సిద్దిక్ నగర్, మంగాపురం, తీగల బంజర, మేకల కుంట, సాలె బంజర, క్రాంతి నగర్, జంపాలనగర్, లక్ష్మ పురం, రాంపురం, రామచంద్ర పురం, గుబ్బ గుర్తి, అంజనా పురం, గద్దలగూడెం, విక్రమ్ నగర్, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. మానిఫెస్టో లో పొందు పరచిన అన్ని పథకాలను అమలు చేస్తామని చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసింది అని చెప్పారు. సంక్షేమ పథకాల అమలు తీరు లో పేదలకు అడుగు అడుగున అన్యాయం చేసింది అని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పథకం ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా గా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది అని అన్నారు. ఈనెల 30 జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పైనే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, సూరంపల్లి రామారావు, గోసు మధు, కోసూరి శ్రీను, గుండ్ల కోటి, చండ్లగుండ్ల సురేష్, బానోత్ పద్మ, రాజేష్, బాలాజీ, రాయల పుల్లయ్య, మోసా, మధన్, మహేష్ పాల్గొన్నారు.



## ఓటరు అవగాహన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఓటు వేయడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జమాఅతె ఇస్లామీహింద్ ఖమ్మం పట్టణ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఓటరు అవగాహన ప్రచార పోస్టర్ ను జమాఅతె ఇస్లామీహింద్ స్థానిక నాయకులు ఆవిష్కరించారు. ప్రజల్లో ఓటు పట్ల చైతన్యాన్ని తీసకొచ్చేందుకు ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఓటరు లిస్టులో తమ పేరును పరిశీలించుకోవాలని అన్నారు. ప్రతీ ఓటూ విలువైనదని, ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని వార పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని వారు అన్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, స్థానిక జమాఅత్ నాయకులు అబ్దుల్ మలిక్, రఫీఖ్, అబ్రార్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి



రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/నంబర్23(అక్షరం న్యూస్): భూక్య తండా గ్రామపంచాయతీ పరిధిలో భూక్య శంకర్ గత మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలం వద్ద అప్పుల బాధతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తండ్రి చనిపోయి వారం తిరగకుండానే తండ్రి చనిపోయాడని కొడుకు లింగ మూర్తి 36 సం తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై తేది 23 గురువారం రోజు తండ్రి లేని లోటు నేను భరించలేనని మానసిక ఒత్తిడితో ఉదయం ఒక్కసారిగా కుప్పకూలి హఠాత్ మరణం చెందారు. లింగమూర్తి కుటుంబాన్ని భూక్యా తండా సర్పంచ్ గుగులోత్ భారతి శ్రీరామ్ నాయక్ పరామర్శించి, అటు తండ్రి ఇటు కొడుకు కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లింగమూర్తికి కూతురు ( 12) మరియు కొడుకు (8) వయసుగల పిల్లలను పెంచేందుకు ఆర్థిక భారం కవిత పై పడిందని ప్రభుత్వం

కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా పిల్లల చదువులు కూడా ప్రభుత్వం చూడాలని తండావాసులు వేడుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గడప గడప కు కాంగ్రెస్ 6 గ్యారంటీల కరపత్రం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం పట్టణం 51,52వ డివిజన్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వా పాలను తూర్పారపడుతూ రాబోయే కాంగ్రెస్ గవర్నమెంట్ చేపట్టబోయే 6 గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వివరించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చ,, గజాలు ప్రకటించింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా జీవితాలు మెరుగు పడుతాయని , అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారు. కాబట్టి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా ప్రజా తెలంగాణ కోసం ప్రతి ఉద్యమకారుడు తనవంతుగా పది ఓట్లు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేపియ్యలని మరియు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ బచ్చాల పద్మాచారి, జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, బట్టు రాజేందర్ నాయక్, తాళ్లూరి సృజన్ కుమార్, బాసాటి హనుమంతరావు, హేమంత్,విక్రమ్,పవన్ కుమార్,దొడ్డ శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం...






ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

తల్లితండ్రులు సమానులైన వృద్ధులను ఆదరించడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు పూర్ణ కంటి దాసు కుమారుడు జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు గతంలో కూడా ఇదే మాదిరిగా పలు సందర్భాల్లో వృద్ధాశ్రమానికి కావలసిన వసతులు కల్పించడంతో పాటుగా అన్నదానాలు నిర్వహించడమైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, పూర్ణ కంటి దాసు జమలమ్మ, జస్వంత్, రాయపూడి నారాయణ, కట్ల సురేష్, పూర్ణకంటి కృష్ణ, వృద్ధాశ్రమ నిర్వాహకులు నరసింహారావు, విజయ, లక్ష్మి వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్లప్పుడే మెగా పవర్ లూమ్ క్లస్టర్ గుర్తుకొస్తుందా ?

- కేటీఆర్ కే మా సంపూర్ణ మద్దతు
- సిరిసిల్ల అసాముల సమన్వయ కమిటీ స్పష్టీకరణ



రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 23 (అక్షరం న్యూస్):

సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ కే మా పూర్తి మద్దతని రాజన్న సిరిసిల్ల ఆసాము ల సమన్వయ కమిటీ స్పష్టం చేసింది. గురువారం జిల్లా కేంద్రంలో గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, కార్యవర్గ, సభ్యు లతో ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసాముల సంఘం గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ బుధవారం సిరిసిల్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాణి రుద్రమ మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకొస్తారని బాండ్ పేపర్ రాసి ఇవ్వడంపై మండిపడ్డారు. బీజేపీ పార్టీకి చెందిన ఎంపీ బండి సంజయ్ నాలుగు సంవత్సరాలు గడచిన ఎన్నడూ సిరిసిల్లకు రాలేదని, ఏ ఒక్క పవర్ లూమ్ కార?నాను తిరిగింది లేదని, ఆసామిని కలసి అడిగింది లేదన్నారు. అసలు నియోజకవర్గంలో ఆసాములఇబ్బందులు తెలుసా.. అని ప్రశ్నించారు. కేటీఆర్ పై అవాక్కులు, చేవాక్కులు చేయడం మాను కోవాలని అన్నారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో గెలుపొందిన నుంచి బతుకమ్మ చీరలు, ఆర్విఎం, కెసిఆర్ కిట్టు బట్ట తయారీ కల్పించారు. దీని వల్ల ఉపాధి పొందుతున్నారు. ఒకప్పుడు

ప్రతి కార్మికుడు నెలకి రూ. 4 లేదా 5 వేల చొప్పున వేతనం పొందే వారు ఇప్పుడు నెలకు కనీసం రూ.16 వేల నుండి 20 వేల రూపాయలు సంపాదిస్తున్నారని అన్నారు. అప్పుల పాలైన ఆసాములకు మళ్లీ గౌరవంగా బతికే విధంగా కేటీఆర్ మమ్ములను ఆదుకున్నాడన్నారు. మా అసాములము, కార్మికులము అందరం మంత్రి కేటీఆర్ కి ఓటు వేస్తామని అన్నారు. అనంతరం సిరిసిల్ల అసాముల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా 2014లో ఎట్లా ఉండే 2023లో ఎట్లా ఉన్నదో ప్రజలు గమనిస్తు న్నారని అన్నారు. 2014 లో సిరిసిల్లలో ఆసాములు, కార్మికులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండేదని అన్నారు. 2017 లో మంత్రి కేటీఆర్ బతుకమ్మ చీరల తయారీ అందచేసి ఆసాములకు, కార్మికులకు ఉపాధి కల్పించి అప్పుల బాధలో ఉన్న వారందరినీ ఆదుకున్నార న్నారు.తమ భార్య పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నామని, చేనేత కార్మికునికి సంబంధించిన అనేక సబ్సిడీలను కేటీఆర్ కల్పించారన్నారు. బుధవారం బిజెపి వాళ్లు మెగా పవర్లూమ్ తీసుకొస్తామని అంటున్నారని ఎన్నికలు వచ్చినప్పుడే ఇది గుర్తుకు వచ్చిందా అని ఎద్దేవా చేశారు. ఆసామి అనుబంధ రంగాలు ఎన్ని ఉన్నాయో మీకు తెలుసా అని ప్రశ్నించారు. జిల్లాలో ఆసాములు 2500 కుటుంబాలు, 12,000 మంది కార్మికులు వారి కుటుంబాలు మొత్తం 70 నుండి 80000 మందికి చేనేత పరిశ్రమలలో పనిచేస్తున్నారన్నారు. కేటీఆర్ కే మా పూర్తి మద్దతని అన్నారు. కేటీఆర్ రాబోయే ఎన్నికల్లో గెలవకపోతే సిరిసిల్ల మళ్ళీ 10 ఏండ్లు వెనకకు పోతుందన్నా రు. ప్రతి ఆసామి కారు గుర్తుకు కేటీఆర్ కి ఓటు వేస్తామని అన్నారు.

## ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ... త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్డు షో..





ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్డు షోను జయప్రదం చేయండి..స్థానిక ఖమ్మం త్రీ టౌన్ ఏరియాలో కార్మిక సంఘాలు సిపిఎం పార్టీ నాయకులతో కలిసి సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ సమావేశం, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ 30వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించగలరని కోరారు అదేవిధంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు ఖమ్మం గాంధీచౌక్ నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్డు షో కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మీరందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, మద్ది సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేసిన బిఆర్ఎస్

- బీసీలపై సవతి తల్లి ప్రేమ
- బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్తోనే సాధ్యం
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల జడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 23 (అక్షరం న్యూస్):

రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికలల్లో బీసీలకు అన్యాయం చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల జడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం టికెట్లు, 5 శాతం ఉన్న రెడ్లకు 33 శాతం, అరశాతం ఉన్న వెలమలకు 16% టికెట్లు కేటాయించి బిఆర్ఎస్ పార్టీ బీసీ ద్రోహుల పార్టీగా నిరూపించుకుందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీకి, కెసిఆర్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదనడానికి స్పష్టం చేశారు.బీసీలను పచ్చి మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి బీసీల సిద్ధం సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఆధిపత్య కులాల వారికి సిట్టింగ్ సీట్లు ఇచ్చి తెలంగాణలో అగ్రకులాల పాలనను కేసీఆర్ శాశ్వతం చేయాలని చూస్తున్నారని, అందులో భాగంగానే 115 మందిలో 65 మంది అగ్రకులాలకు టికెట్లు ఇవ్వడం చాలా సిగ్గుచేటు అన్నారు.గౌడ లను, బి ఆర్ ఎస్ గౌడలు అని చెప్పడం, దానినీ బి.ఆర్.ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.9 ఏండ్లుగా బి ఆర్ ఎస్ అధికారంలో ఉండి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వాన్ని మార్చే దిశగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని నిర్వీర్యం చేసి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, బీసీ బందు, దళిత బంధు పథకాల్లో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు బంధు పథకాన్ని అగ్రవర్ణాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాను దివాలా తీసే స్థాయికి తీసుకువచ్చి, నేడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష 80,000 కోట్లకు ప్రతిపాదనలు పెంచి, అదరాబాదరాగా నిర్మించారన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణకు రూ.5 లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కిందిస్థాయి సామాజిక వర్గంపై స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిన్నచూపు చూస్తారని, బడుగు బలహీన వర్గాలపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తారని స్పష్టం చేశారు. ఎస్సీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు చనిపోతే వారి ఇండ్లలోకి సతీష్ కుమార్ వెళ్లిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. దీన్నిబట్టి చూస్తే సతీష్ కుమార్ కు బలహీనవర్గాలపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాత్ర శూన్యమని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పొన్నం ప్రభాకర్ ఉద్యమంలో ముందు నిలబడి రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రజలు చైతన్యం చెందారని బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. బడుగు బలహీన వర్గాలు పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం ఏకమయ్యాయని భారీ మెజారిటీతో పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మారుపాటి శ్రీనివాసరెడ్డి చాగంటి వెంకటేశ్వర్లు మౌర్య అనిల్ గౌడ్ బిక్షపతి మాచర్ల కుమారస్వామి తాళ్లపల్లి శ్రీనివాస్ మాచర్ల సదానందం పచ్చునూరి కరుణాకర్ రాజు మాచర్ల రవి మాచర్ల కుమారస్వామి తాళ్లపల్లి భాస్కర్ దబ్బా శంకర్ పశ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ గద్దల సంపత్ పోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 న సంబరాలకు మధిర ప్రజలు సిద్ధంగా ఉండాలి..



**టిపిసిసి అధికారిక ప్రతినిధి లోకేష్ యాదవ్**

ఖమ్మం/తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా మధిర నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ మాట్లాడుతూ..మధిర నియోజకర్గము తెలంగాణ రాష్ట్రము దిశా దశ ను నిర్దేశిస్తుంది...మధిర ప్రజల ఓటు ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల జీవితాలల్లో మార్పు తీసుకొచ్చే ఓటు అవుతుంది .

తెలంగాణలో డిసెంబర్ 3న వెలువడే ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది...డిసెంబర్ 9న భట్టి విక్రమార్క ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు...అందుకు మధిర ప్రజలందరూ సంబరాలకు సిద్ధంగా ఉండాలి...కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు సంతకం చేస్తారు..మధిర నియోజకవర్గం ప్రజలు చాలా అదృష్టంతులు...

మధిర నియోజకవర్గం అభివృద్ధి తో రూపురేఖలు మారనున్నాయి..రెండు రాష్ట్రాలకు మధ్యన ఉన్న ఈ నియోజకవర్గం ఐటీ కారిడార్ చేయాలని భట్టి విక్రమార్క తలపిస్తున్నాయి...అందుకు మధిర ప్రజలు భట్టి విక్రమార్క కి భారీ మెజార్టీ ఇవ్వాలి...జలగం వెంగళరావు ముఖ్యమంత్రి కావడం వల్లనే ఖమ్మం జిల్లాకు సాగర్ నీళ్ళు మరియు అనేక పరిశ్రమలు వచ్చాయి...మళ్ళీ ఖమ్మం జిల్లా కు ఆ అవకాశం భట్టి రూపంలో వచ్చింది ..ఈ సదావకాశం ఖమ్మం జిల్లా ప్రజలు కానీ,మధిర ప్రజలు కానీ వినియోగించుకోవాలి...విజ్ఞులైన మధిర ప్రజల ఓటు తో తెలంగాణ లో ఖమ్మం జిల్లా ప్రగతికి దోహద పడుతుంని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి..





- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి గౌతమ్
- పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన... జిల్లా కలెక్టర్ గౌతమ్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం తల్లాడ సత్తుపల్లి మండలం బెతుపల్లి గంగారం, అయ్యగారిపేట, ఎన్టీఆర్ నగర్, సత్తుపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలను, పెనుబల్లి మండలం వంగముత్యాల బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెయింటింగ్ వేయించాలని, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో ఉండాలని, చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. టాయిలెట్స్ లకు సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పెయింటింగ్ కొరకు ఇంటీరియర్ కు రాయల్ ఏమర్సన్, ఎక్స్ టీరియర్ కి అపెక్స్ ఆల్టిమా పెయింట్ వాడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రహారి గోడపై ఓటర్లను అవగాహనపరిచే పెయింటింగ్ లు వేయాలని అన్నారు. క్రొత్తగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు పూర్తి చేసి, వాడుకలో తేవాలన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట క్రౌడ్ మేనేజ్మెంట్ కి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ గురించి బూత్ లెవల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందజేయాలని, ఓటరు స్లిప్పు తీసుకున్నట్లు రశీదు తీసుకోవాలని అన్నారు. సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించి, డౌన్లోడ్ చేయించాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, పీఆర్ డిఇ నళిని మోహన్, ఎంఇఓ సత్యనారాయణ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాందాస్ నాయక్‌కు వైరా మండలం లో బ్రహ్మరథం పట్టిన ప్రజలు...

**తిలకం దిద్ది స్వాగతం పలికిన గ్రామస్తులు...**



ఖమ్మం/ వైరా నవంబర్ 23 (అక్షరంన్యూస్)

వైరా మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ కు బ్రహరథం పట్టారు. గండగల పాడు ముసలమడుగు గ్రామంలో మహిళలు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆరు హామీలతో అన్ని వర్గాలకు కాంగ్రెస్ భరోసా ఇస్తుందని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలు అమలు జరగాలంటే కాంగ్రెస్కు పట్టం కట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు ఆరు గ్యారెంటీ పథకాలు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లు అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీ పది రోజులు అధికారం కు వస్తుందని సోనియాగాంధీ ప్రకటించిన హామీలు అమలు చేస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని రాందాస్ నాయక్ అన్నారు. కెసిఆర్ ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు స్థితిలో లేరని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ముసలమడుగు లక్ష్మీపురం పూసలపాడు కేజీ సిరిపురం గౌండ్ల పాలెం నార్పనేనిపల్లి ఇప్పలమడక గరికపాడు దాచాపురం పినపాక మండలం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, కౌన్సిలర్ కర్నాటి నందిని, జిల్లా నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, కర్నాటి హనుమంతరావు, పొదిలి హరినాథ్, చెరుకూరి కిరణ్, దాసరి దానియేలు, యడ్లపల్లి వనజ, పొదిలి కల్పన, పువాల పద్మ, పుష్పలత, తాత నిర్మల, ఎదునూరి శ్రీనివాసరావు, కిలారు సురేందర్, ఉయ్యూరు అప్పారావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, చింత నిప్పు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆది రావాలి... అందరి బాధలు తొలగాలి..!

- కాంగ్రెస్ కు ప్లంబర్ యూనియన్ మద్దతు.
- ఆది శ్రీనివాస్ ను గెలిపించుకుంటామని తీర్మాణం.



రాజన్న సిరిసిల్ల వేములవాడ, నవంబర్ 23 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణ మహాలింగేశ్వర (బింగి మహేష్) ఫంక్షన్ హాల్లో ప్లంబర్ యూనియన్ కార్మికులతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ గురువారం ఆత్మీయ సమ్మేళనం అయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. అనంతరం ప్లంబర్ కార్మికులు ఆది శ్రీనివాస్ కు మద్దతు ప్రకటించారు. ఆది శ్రీనివాస్ ను ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, ఉపద్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి చంద్ పాషా, కోశాధికారి శంశుద్దీన్, కార్యవర్గ సభ్యుడు బొడిగే నవీన్ కుమార్, ప్రసాద్, నాగుల ప్రవీణ్, బొజ్జ శ్రీనివాస్, ఎండీ రఫీ 100 మంది సభ్యులు పాల్గొన్నారు. వారి వెంట కౌన్సిలర్ బింగి మహేష్, పట్టణ అధ్యక్షుడు చద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పీర్ మహమ్మద్, పుల్కమ్ రాజు, పులి రాంబాబు గౌడ్, హెూలీ మహమ్మద్, వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కామారెడ్డిలో బిఆర్ఎస్‌కు షాక్

**కాంగ్రెస్‌లో చేరిన పార్టీ జడ్పీటిసి**

కామారెడ్డి,నవంబర్23 (అక్షరంన్యూస్)

జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల జెడ్పీటీసీ తిరుమలగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. కరీంనగర్ సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. అయితే గత కొంతకాలంగా తిరుమలగౌడ్ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నాడు. పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడంతోనే పార్టీ మారుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు సైతం ఆయన దూరంగా ఉంటు వస్తున్నారు. తనతో పాటు ఆయన అనుచరులు కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. జెడ్పీటీసీ తిరుమలగౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో దోమకొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి కొంత నష్టం వాటిల్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల హృదయాల్లో బీఆర్ ఎస్సే ..

- బీఆర్ఎస్ కే ప్రజల పట్టం...
- మూడోసారి కేసీఆరే సీఎం..
- కేసీఆర్ వస్తేనే అభివృద్ధి ..
- కాంగ్రెస్ వస్తే అధోగతే...
- మాయ , మోసపు మాటలు చెప్పే పార్టీలకు గుణపాఠం చెప్పాలి...
- కలసి కట్టుగా సాగుదాం... కేసీఆర్ ను సీఎం చేసుకుందాం..
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం
- పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల హృదయాల్లో బీఆర్ఎస్ ప్రతిధ్వనిస్తుందని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయ మైందని ఆ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాతకు మళ్లీ ఘనంగా పట్టం గట్టేందుకు తెలంగాణా ప్రజలు పోలింగ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తేటతెల్లం చేశాయని అన్నారు. కేసీఆర్ వస్తేనే అభివృద్ధి అని లేకుంటే అధోగతేనని ప్రజలు ప్రబలంగా విశ్వషిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ సభ జరిగినా జనం తండోపతండా లుగా తరలి వచ్చి, మేము మీ వెంటే ఉన్నామని,

తమ మద్దతు బీఆర్ఎస్ కే ఉందని అభయం ఇస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలు బ్రహ్మ%శీ%డంగా విజయవంతం చేశారని గుర్తు చేశారు. జిల్లాలో అన్ని సీట్లను బీఆర్ఎస్ కైవశం చేసుకుంటుం దని పేర్కొన్నారు. కేవలం 10 ఏళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో అన్ని రంగాలు నెంబర్ వన్ ప్రగతిని సాధించాయని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహ%శీ%తో అన్నదాతలు సగర్వంగా పెద్ద ఎత్తున పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగారని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హయంలో కటిక చీకట్లో మగ్గిన తెలంగాణలో నేడు కేసీఆర్ వల్ల వెలుగు జిలుగులు విరజిల్లుతున్నాయని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుతుందంటే ఆ క్రెడిట్ సీఎం కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ రాష్ట్రాన్ని చిమ్మ చీకట్లు కమ్ముకుంటా యని నామ అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని నిలువరించా లని అన్నారు. ఆకలి బాధలు లేని బంగారు తెలంగాణా కావాల్నంటే మూడోసారి కేసీఆర్ సీఎం కావాల్సిందేనని నామ స్పష్టం చేశారు. తెలంగాణా మరింత అభివృద్ధి చెంది ఇంకా ముందుకు పోవాలన్నా... యువత బాగుపడాలన్నా కేసీఆర్ కు ప్రజల ఆశీస్సులు దండిగా మెండుగా అంది వ్వాలని నామ విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని మాయ మోసపు మాటలు చెప్పి, మభ్యపెట్టినా మూడోసారి కేసీఆర్ నాయక త్వంలో ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని అన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం గా చూసి తీరాల్సిందేనని అన్నారు. ఓట్లప్పుడు వచ్చి మభ్యపెట్టే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధి కారంలోకి రావడం కల అన్నారు. బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో అధికారంలోకి రాబో తుందని నామ చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు, ప్రగతి ఫలాలను ఇంటింటికెళ్లి వివరించి, ప్రజల్ని చైతన్య పర్చాలని కోరారు. చిన్న చిన్న సమస్యలను పక్కకు పెట్టి, అంతా సమైఖ్య%శీ% గా ఎన్నికల ప్రచార కదన రంగంలోకి దూసుకుపోదామని నామ నాగేశ్వరరావు అన్నారు.

# రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్.టి.పి.సి. కార్మికులకు ఓటు ప్రాముఖ్యత,ఓటు హక్కు పై అవగాహన సదస్సు

**రామగుండం నియోజకవర్గ పరిధిలో అధిక పోలింగ్ శాతం నమోదయాల కార్మికులు కృషి చేయాలి**

జ్యోతి నగర్ నవంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

23-రామగుండం నియోజకవర్గ పరిధిలో లిజిల్లా అదనవు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.ఓ అరుణశ్రీ ,ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం ఎన్.టి.పి.సి.కార్మికులకు ఓటు అవగాహన సదస్సు ఉద్యోగ అభివృద్ధి కేంద్రంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీలి పాల్గొనీ ఉపన్యసించారు.లిఎన్నికల సాధారణ పరీక్షలు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూలి నవంబర్ 30 ఎన్నికల పోలింగ్ తేదీ అని,ప్రతి ఒక్క కార్మికుడు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికలు అనేవి 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ముఖ్యమైన పండుగ అని,ఇది మన తెలంగాణ ప్రాంత ప్రసిద్ధిగాంచిన దసరా పండుగ తో సమానమని,ఓటు హక్కు ఆవశ్యకత,ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్మికులు ఎటువంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా మద్యం,డబ్బుపంపిణీ అసత్య ప్రచారం లాంటి అసంఘిక కార్యక్రమాలను నివారించి, చైతన్యంవంతంగా నిర్భయంగా తమ ఆలోచనకు అనుగుణంగా సమర్థవంతమైన అభ్యర్థినీ ఎంచుకొని ఓటు వేయాలని దిశా నిర్దేశం చేస్తు, కార్మికులచే రాజ్యాంగబద్ధమైన ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

అనంతరం లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూలి గత ఎన్నికలలో రామగుండం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో తక్కువగా 71% పోలింగ్ నమోదు అయిందని,ముఖ్యంగా ఎన్.టి.పి.సి. పోలింగ్ కేంద్రంలో తక్కువగా ఓటర్లు తమ ఓటర్లు వినియోగించుకున్నరని తెలిపారు.ఈసారి ఎన్నికల్లో ఎన్.టి.పి.సి. పోలింగ్ కేంద్రాల యందు ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించేలా మీ కుటుంబ సభ్యులకు,స్నేహితులు, ఇరుగుపొరుగు వారికి చైతన్యపరచాలని, ఎన్టిపిసి పోలింగ్ కేంద్రం యందు,రామగుండం నియోజకవర్గం మొత్తం లో అధిక పోలింగ్ శాతం నమోదయ్యేల తమ వంతు కృషి చేయాలని కార్మికులను ఉద్దేశించి ఉపన్యసించారు.

అదేవిధంగా కళాజాతర బృందం కళాకారులచె ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట,పాటలతో కార్మికులను చైతన్యపరుస్తు,నవంబర్ 30 గురువారం రోజు ప్రతి ఒక్క కార్మికుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.పలువురు మహిళా కార్మికులు,కార్మికులు ప్రసంగిస్తు ఓటు హక్కు తమ బాధ్యతని, ప్రతి ఒక్కరి తమ ఓటు హక్కును వినియోగించేలా, నియోజవర్గ పరిధిలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యేల తమవంతు కృషి చేస్తామని ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ,రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.నాగేశ్వర్,పి.ఎన్.షాహ్ ఎన్.టి.పి.సి. మేనేజర్ హెచ్.ఆర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్,పి.డి.అర్బన్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ అధికారి రజిని,కళాజాతర బృందం కళాకారులు ,ఎన్.టి.పి.సి. కార్మికులులి పాల్గొన్నారు.

# కమలం గుర్తుకే ఓటు వేసి నంబూరి రామలింగేశ్వరాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన తల్లాడ మండల బిజెపి నాయకులు..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 23 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీతల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం తల్లాడ మండలంలోమండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో మల్లవరం బిల్లుపాడు వెంకట్రాముని తండా వెంకన్నపేట నూతనకల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో ఓటర్లను కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి నంబూరి రామలింగేశ్వర రావు ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ భాజపా ఎన్నికల మేనిఫెస్టో బిజెపి జండా సకల జనులకు అండ గా ఉంటుందని ప్రచారం చేస్తూ ఇది మన పార్టీ అని సంబండ వర్గాల పార్టీ అని అందరికి సమన్యాయం చేసే పార్టీ అనిరైతులకు క్వింటాలకు 3100 మద్దతు ధర ఇస్తామని రైతులకు సబ్సిడీ 2500 ఇస్తామని ఫసలు బీమా యోజన కల్పిస్తామని పేద ప్రజలకు నాలుగు సిలిండర్ల గ్యాస్ ఉచితంగా ఇస్తామని గ్రూప్ వన్ గ్రూప్ టూ పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తామని పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని బిసి ముఖ్యమంత్రిని చేస్తామని ఎస్సి ఉపవర్గీకరణ వేగవంతం చేస్తామని తెలుపుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి నియోజకవర్గంలో నంబూరి రామలింగేశ్వర రావు ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



ఈ కార్యక్రమాలలో జనసేన మండల అధ్యక్షులు తెనాలి దినేష్, భాజాపా మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చౌడా నాగేశ్వరరావు, యువ మోర్చా మండల అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, నంబూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609